ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
5
అనంతపురం
జిల్లా వార్తలు
శనివారం 6 ఏప్రిల్ 2024



నేడు సతామి

ముస్తాబైన మసీదులు



అనంతపురం ప్రెస్‌క్లబ్, ఏప్రిల్ 5: రంజాన్ మాసంలో ముఖ్యమైన సతామి వేడుకలకు ముస్లింలు సిద్ధమయ్యారు. రంజాన్ నెల ఆరంభం నుంచి ముస్లింలు నిత్యం దైవ చింతనలో గడుపుతున్నారు. ఈ నెలలో కీలకమైన సతామి వేడుకను శనివారం నిర్వహిస్తారు. లైలత్-అల్-ఖదర్, షబ్-ఎ-ఖద్ర్ అని పిలుచుకునే ఈ పవిత్రమైన రోజును ఖురాన్ ప్రవక్త మహమ్మద్ అవతరించిన రోజుగా భావిస్తారు. సతామి రోజున ముస్లింలు రాత్రంతా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ అల్లా కృపకు పాత్రులవుతారు. సతామికి ఖచ్చితమైన తేదీ అంటూ లేదు. రంజాన్ నెల చివరి పది రోజుల బేసి రాత్రులలో ఒక రోజున సతామిని నిర్వహిస్తారు. 26వ రోజున ఉపవాసం ముగిశాక.. ఆ రాత్రికి సతామిని నిర్వహించుకుంటారు. జిల్లాలోని అన్ని మసీదులలో రాత్రంతా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించుకుంటారు. ఇందుకోసం నగరంలోని మసీదులలో అన్ని ఏర్పాట్లు చేశారు. విద్యుత్ దీపాలతో మసీదులను అలంకరించారు. రంజాన్ మాసంలో చివరి శుక్రవారం కావడంతో నగరంలోని ముస్లిం ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. రంజాన్ పండుగ మధ్యన ఉన్న చిట్టచివరి శుక్రవారం కావడంతో ప్రార్థనలకు మరింత ప్రాధాన్యం ఇచ్చారు.

మాస్టారూ.. డిన్నర్..!

అంటకాగే మరో సంఘం నేతల సహకారం

పాల్గొన్న టీచర్లు.. ఎస్ఎస్ఏ ఉద్యోగులు

హాజరైన అధికార పార్టీ ఎమ్మెల్యే

వైసీపీకి మద్దతుగా నిలవాలని విన్నపం

ఉపాధ్యాయులకు డాబాలో విందు

ఏర్పాట్లు చేసిన వైసీపీ అనుబంధ సంఘం



అనంతపురం విద్య, ఏప్రిల్ 5: ఉపాధ్యాయుల ఓట్లు కొల్లగొట్టడమే లక్ష్యంగా అధికార పార్టీ నేతలు రాజకీయ విందులు ప్రారంభించారు. అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న కొందరు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఈ తతంగాలను నడిపిస్తున్నారు. డిన్నర్ పేరిట ఉపాధ్యాయులను ఆహ్వానించి.. విందు ఏర్పాటు చేసి.. చివరకు వైసీపీ అభ్యర్థికి ఓట్లు వేయాలని ప్రలోభ పెడుతున్నారు. అనంతపురం నగర శివారులోని బెంగళూరు-హైదరాబాద్ హైవే పక్కన.. నేషనల్ పార్క్ సమీపంలోని ఓ డాబా ఇలాంటి విందుకు వేదిక అయింది. ఈ వ్యవహారం ఆలస్యంగా వెలుగుచూసింది. పలువురు ఉపాధ్యాయులతోపాటు ఎస్ఎస్ఏ ఉద్యోగులు సైతం ఈ విందులో పాల్గొనడం విమర్శలకు తావిస్తోంది. అధికార పార్టీకి అనుబంధంగా నడుస్తున్న ఓ ఉపాధ్యాయ సంఘం, మరో ఉపాధ్యాయ సంఘం నాయకులు ఈ విందు ఏర్పాటులో కీలక పాత్ర పోషించినట్లు సమాచారం. గత ఆదివారం ఉదయమే విందు ఏర్పాటు చేయాలని భావించినా, జిల్లా పర్యటనకు వచ్చిన సీఎం జగన్‌కు కలిసేందుకు అధికార పార్టీ ఎమ్మెల్యే వెళ్లడంతో రాత్రికి విందు ఏర్పాటు చేశారని తెలిసింది. సుమారు 150 మంది ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఈ విందులో పాల్గొన్నట్లు సమాచారం.



అక్కడికి రమ్మన్నారు..

అధికార పార్టీకి లబ్ధి చేకూర్చేందుకు విందు ఏర్పాటు చేశారు. నేరుగా విషయం చెబితే బాగుండదని.. 'మా సంఘానికి గుర్తింపు వచ్చింది.. డిన్నర్ ఇస్తున్నాం రండి..' అని వైసీపీకి అనుబంధంగా నడిచే ఓ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆహ్వానం పలికారు. వీరికి మద్దతుగా కొందరు ఉపాధ్యాయులు, సంఘాల నాయకులు కూడా మాస్టార్ల సమీకరణకు దిగారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా.. ఆదివారం రాత్రి రాజకీయ విందు ఏర్పాటు చేశారు. వైసీపీ అనుబంధ ఉపాధ్యాయ సంఘంతోపాటు, వైసీపీతో అంటకాగుతున్న మరో ఉపాధ్యాయ సంఘం నాయకులు డాబాలో పార్టీ ఇచ్చారు. నేషనల్ పార్క్‌కు సమీపంలోని ఓ డాబా వద్దకు రావాలని అందరినీ పిలిచారు. మార్నింగ్ వాక్‌కు వెళ్లిన పలువురు ఉపాధ్యాయులకు ఇలా ఆహ్వానం అందింది. ఆదివారం ఉదయమే డాబా వద్దకు రావాలని ఆహ్వానించినా.. ఓ వైసీపీ ఎమ్మెల్యే సీఎంను కలిసేందుకు వెళ్లడంతోట రాత్రికి మార్చారు. ఆదివారం రాత్రి 7 గంటల తర్వాత ఉపాధ్యాయులు, సంఘాల నాయకులకు విందు ఇచ్చారు. సుమారు 150 మంది ఉపాధ్యాయులు, సంఘాల నాయకులు ఆ డాబాలో వేడుక చేసుకున్నట్లు సమాచారం. అధికార పార్టీ ఎమ్మెల్యే కూడా ఈ విందులో పాల్గొన్నారని తెలిసింది. ఈ విందు గురించి బయటకు పొక్కకుండా పలు జాగ్రత్తలు తీసుకున్నారని సమాచారం. వేడుకకు హాజరైన వారి ఫోన్‌లను స్విచ్ఛాఫ్ చేయించి, కథ నడిపించారని తెలిసింది. వచ్చిన వారందరికీ మాంచి చికెన్ సహా కోరిన పదార్థాలను వడ్డించారని, చివరగా వైసీపీకి మద్దతు ఇవ్వాలని కోరినట్లు తెలిసింది.

సమగ్రశిక్ష ఉద్యోగులు కూడా..

అధికార పార్టీ మాస్టార్లు ఇచ్చిన ఈ విందుకు సమగ్ర శిక్ష ఉద్యోగులు కొందరు హాజరైనట్లు సమాచారం. అనంతపురం రూరల్ మండలంలోని ఓ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా ఉంటూ.. వైసీపీ అనుబంధ ఉపాధ్యాయ సంఘంలో కీలకంగా వ్యవహరిస్తున్న నాయకుడు, శెట్టూరు మండలంలో పనిచేస్తూ.. ఇటీవలే బుక్కరాయసముద్రానికి సిఫార్సు ఆర్డర్ తెచ్చుకున్న మరో ఉపాధ్యాయుడు, గార్లదిన్నె మండలంలోని ఓ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు ఈ విందులో కీలకంగా వ్యవహరించినట్లు సమాచారం. ఎస్ఎస్ఏ ఉద్యోగులు ఇద్దరు విందుకు హాజరైనట్లు సమాచారం. నాడు-నేడు విభాగంలో పనిచేసే ఓ ఉపాధ్యాయుడు, గత నాలుగేళ్లుగా ఎస్ఎస్ఏలో డెప్యుటేషన్‌పై అడ్డగోలుగా పనిచేస్తూ పబ్బం గడుపుతున్నారు. ఆయన స్థానిక ప్రజాప్రతినిధికి అనుచరుడి తరహాలో సేవ చేస్తున్నారు. అధికారులపై ఒత్తిడి తెచ్చి మరీ ఎస్ఎస్ఏలో పాగా వేశారు. ఆయన సైతం ఈ విందుకు హాజరైనట్లు తెలుస్తోంది. వైసీపీ అనుబంధ సంఘంలో నాయకుడిగా ఉన్న ఓ ఉపాధ్యాయుడు ఎస్ఎస్ఏలోని మరో విభాగంలో కీలకమైన కుర్చీలో ఉన్నారు. ఆయన కూడా విందుకు హాజరైనట్లు తెలుస్తోంది. అధికార పార్టీ ఇచ్చిన విందు కావడంతో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా సమగ్రశిక్ష అధికారులు, విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని అంటున్నారు. ఇలాంటి వాటిపట్ల కొత్త కలెక్టర్ ఎలా వ్యవహరిస్తారో అన్న చర్చ మొదలైంది.

అన్నా.. కొన్నాళ్లు దాచేయండి..!

ట్రాన్స్‌ఫార్మర్లను కొన్న రైతులకు అక్రమార్కుల వినతి

ఆంధ్రజ్యోతి కథనంతో అమ్మినవారిలో గుబులు



అనంతపురం రూరల్, ఏప్రిల్ 5: ట్రాన్స్‌ఫార్మర్లు, సామగ్రిని తెగనమ్మిన విద్యుత్ శాఖ ఉద్యోగులలో టెన్షన్ మొదలైంది. నార్పల మండలంలో జరిగిన అక్రమాలపై ఆంధ్రజ్యోతిలో శుక్రవారం కథనం ప్రచురితం కావడంతో అక్రమారులు తప్పించుకునే ప్రయత్నాలను ప్రారంభించారు. 'అన్నా.. మీకు ఇచ్చిన ట్రాన్స్‌ఫార్మర్లు పొలాల్లో కనిపించకుండా కొన్ని రోజులు ఎక్కడైనా దాచేయండి. మా ఉన్నతాధికారులు ఎవరైనా విచారణ కొస్తే మేము దొరికిపోతాం. చాల ఇబ్బందులు పడాల్సి వస్తుంది. మాకు సహకరించండి..' అని ట్రాన్స్‌ఫార్మర్లను కొనుగోలు చేసినవారిని వేడుకుంటున్నారు. అక్రమాలకు పాల్పడిన లైన్‌మన్‌లు, ఇతర ఉద్యోగులు గురించి మండల వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. సిద్దారచెర్ల, చామలూరు, బొమ్మలాటపల్లి తదితర ప్రాంతాల్లో కొందరు ఉద్యోగులు, స్థానిక అధికారి వ్యక్తిగత సహాయకుడు ట్రాన్స్‌ఫార్మర్లను అక్రమంగా అమ్మేశారు. వీరందరూ క్షేత్రస్థాయికి పరిగెడుతున్నారు. అమ్మిన ట్రాన్స్‌ఫార్మర్లు దొరకకుండా దాచేయాలని కొన్నవారిని బతిమాలుతున్నారని సమాచారం. కొన్నాళ్లపాటు తామే దాచేస్తామని, పొలాల నుంచి తీసుకువెళతామని అడిగినట్లు తెలిసింది. అయితే పంటలు సాగు చేశామని, ఇలాంటి సమయంలో ట్రాన్స్‌ఫార్మర్లు తీసుకువెళితే నష్టపోతామని రైతులు అన్నట్లు సమాచారం. 'డబ్బులు తీసుకునే కదా ట్రాన్స్‌ఫార్మర్లు ఇచ్చారు..? మేము ఇవ్వం.' అని మరికొందరు ముఖానే చెప్పినట్లు తెలుస్తోంది. అధికారులు వచ్చి అడిగితే తాము సర్దిచెబుతామని కొందరు రైతులు చెప్పినట్లు తెలిసింది.



జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న కలెక్టరు డాక్టర్ వినోద్‌కుమార్ తదితరులు

మహోన్నత వ్యక్తి జగ్జీవన్‌రామ్

● కలెక్టరు డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం టౌన్, ఏప్రిల్ 5: స్వాతంత్రం కోసం, అణగారిన వర్గాల సంక్షేమం కృషి చేసిన మహోన్నతి వ్యక్తి బాబు జగ్జీవన్‌రామ్ అని కలెక్టరు డాక్టర్ వినోద్‌కుమార్ కొనియాడారు. జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను కలెక్టరేట్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టరు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవభారత నిర్మాణంలో జగ్జీవన్‌రామ్ పాత్ర చాలా గొప్పదన్నారు. విలువలతో కూడిన ఆయన జీవితం మనందరికి ఆదర్శప్రాయమన్నారు. కార్యక్రమం లో జేసీ కేతన్‌గార్గ్, జడ్పీ సీఈఓ మైఖోమ్‌నిదియా, నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, డీఆర్ఓ రామకృష్ణారెడ్డి, సోషల్‌వెల్ఫేర్ డీడీ మధుసూదన్‌రావుతోపాటు పలు శాఖల అధికారులు పాల్గొని నివాళులు అర్పించారు.

ఎన్నికల నిర్వహణ.. సవాలు

- ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి
- అధికారులకు కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశం
- ఇన్‌చార్జి కలెక్టర్ నుంచి బాధ్యతల స్వీకరణ



కలెక్టరుగా బాధ్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం టౌన్, ఏప్రిల్ 5: ఎన్నికల నిర్వహణ ఒక సవాలు అని, కంగారు పడకుండా ప్రణాళికబద్ధంగా పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, నూతన కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. ఆయన శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ నుంచి గురువారం అర్ధరాత్రి ఆయన అనంతపురం చేరుకున్నారు. కలెక్టరేట్‌కు శుక్రవారం ఉదయం 8.47 గంటలకు చేరుకుని, ఇన్‌చార్జ్ కలెక్టర్ కేతన్‌గార్గ్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. వివిధ శాఖల అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎన్నికల నోడల్ అధికారులు, ఆర్ఓలతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో నియోజకవర్గాలు, ఓటర్లు, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారుల పాత్ర కీలకమని అన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను ఒకటికి రెండుసార్లు చదువుకుని పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. నిర్దీత సమయంలో అన్నిరకాల నివేదికలను పంపించాలని సూచించారు. ఏ సమస్య వచ్చినా 24 గంటల్లో దానిని పరిష్కరించాలని ఆదేశించారు. ట్రైనింగ్ మేనేజ్‌మెంట్ చాలా ముఖ్యమైనదని, శిక్షణ ఇచ్చేవారికి అన్ని విషయాలు తెలిసి ఉండాలని అన్నారు. ఎన్నికలు సజావుగా సాగేలా శిక్షణ ఇవ్వాలని సూచించారు. సి-విజిల్, యాప్‌కు వచ్చే ఫిర్యాదులను వంద నిమిషాలలో పరిశీలించి పరిష్కరించాలని, లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో అధికారులను సమన్వయం చేసుకుని ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా చూడాలని అన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్య ఉత్పన్నమైనా డీఆర్వో దృష్టికి తీసుకురావాలని, జేసీ కూడా అందుబాటులో ఉంటారని అన్నారు. కోడ్ అమలు విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో జేసీ కేతన్‌గార్గ్, జడ్పీ సీఈఓ మైఖోమ్ నిదియా, నగరపాలిక కమిషనర్ మేఘ స్వరూప్, డీఆర్వో రామక్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్	శనివారం సాయంత్రం	06:34
సెహరీ	ఆదివారం ఉదయం	04:54

ఉష్ణోగ్రతలు (శుక్ర)

గరిష్ఠం : 43.0

కనిష్ఠం : 27.0



రగులుతున్న అసమ్మతి

నార్పలలో రహస్య సమావేశం.. వైసీపీ వీడాలని అసంతుష్టుల నిర్ణయం



సమావేశమైన వైసీపీ అసమ్మతి నేతలు

నార్పల, ఏప్రిల్ 5: వైసీపీ శింగనమల నియోజకవర్గ అసమ్మతి నాయకులు శుక్రవారం రహస్య సమావేశం నిర్వహించారు. నార్పలలో పార్టీ సీనియర్ నాయకుడు మిద్దె కుళ్లాయప్ప వ్యవసాయ క్షేత్రంలో అసమ్మతి వర్గీయులు కలుసుకున్నారు. మిద్దె కుళ్లాయప్పతోపాటు సామలూరు రాజగోపాల్, పట్నం నగేష్, బుల్లె నారాయణస్వామి, తరిమెల రామకృష్ణ తదితరులు తమ అనుచరవర్గంతో ఈ సమావేశానికి హాజరయ్యారు. వైసీపీ టిక్కెట్‌ను ఆలూరు సాంబశివారెడ్డి అనుచరుడు వీరాంజనేయులుకు ఇవ్వడాన్ని వీరు వ్యతిరేకిస్తున్నారు. పార్టీతో తాడోపేడో తేల్చుకోవాలన్న నిర్ణయానికి వచ్చారు. నియోజకవర్గంలో అగ్రవర్ణాల ఆధిపత్యం ఎక్కువైందని సమావేశంలో నాయకులు ఆవేదన వ్యక్తం చేశారని సమాచారం. దళిత నాయకులకు అడుగడుగునా అన్యాయం జరుగుతోందని, అవమానాలు ఎదురవుతున్నాయని పలువురు వాపోయినట్లు తెలిసింది. దళితులు, బీసీల భుజాలపై అగ్రవర్ణ నాయకుడు సవారీ చేస్తున్నారని మండిపడినట్లు తెలిసింది. బస్సు యాత్ర పేరిట జిల్లాకు వచ్చిన సీఎం జగన్‌ను కలిసేందుకు వెళితే పట్టించుకోలేదని, తమ గోడు చెప్పుకునే అవకాశం కూడా ఇవ్వలేదని వారు వాపోతున్నారు. రెడ్లకు మాత్రమే ముఖ్యమంత్రిని కలిసేకి అవకాశమిచ్చారని, వైసీపీలో దళితులకు, బీసీలకు ఏ మాత్రం విలువ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. టిప్పర్ డ్రైవర్‌కి ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చామని గొప్పలు చెప్పు కుంటున్నారని, ఆ టిప్పర్ డ్రైవర్ వెనుక ఏ నాయకుడు ఉన్నారో అందరికీ తెలుసని అన్నారు. వైసీపీలో కొనసాగితే తమకు విలువ ఉండదని, త్వరలో మూకుమ్మడిగా రాజీనామా చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు తెలిసింది. సమావేశంలో దుర్గం సర్పంచ్ రామాంజినేయులు, చామలురు సర్పంచ్ సూర్యనారాయణ, పుట్లూరు, యల్లనూరు. శింగనమల, బుక్కరాయసముద్రం, నార్పల మండలాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



టీడీపీ హయాంలో ఉన్న శిలాఫలకాన్ని తొలగించి అక్కడే ప్రస్తుత వైసీపీ నేతల పేర్లతో ఏర్పాటు చేసిన శిలాఫలకం

ఏంటో ఈ పిచ్చి..!

టీడీపీ నాయకుల పేర్ల శిలాఫలకం తొలగింపు

- కొత్తగా వైసీపీ నాయకుల పేర్లతో ఏర్పాటు
- ఆస్పత్రిలో రోగుల కోసం టీడీపీ హయాంలో భవన నిర్మాణం
- ఇప్పుడు ఆధునికీకరణ
- విమర్శలపాలవుతున్న ఆస్పత్రి అధికారులు

అనంతపురం టౌన్, ఏప్రిల్ 5: గత టీడీపీ పాలనలో నిర్మించిన భవనాలకు ఆధునికీకరణ పేరుతో పనులు చేసి వైసీపీ నాయకుల శిలాఫలకాలు ఏర్పాటు చేసుకోవడం విమర్శలకు దారితీస్తోంది. జిల్లా ఆస్పత్రిలో రోగులు సేదదీరడానికి నీడ కోసం రూ. 17.5 లక్షలు వెచ్చించి ప్రత్యేక భవనం నిర్మించారు. ఈ భవనాన్ని 2017 మే 5న టీడీపీ హయాంలో వైద్య శాఖామంత్రిగా ఉన్న కామినేని శ్రీనివాస్, జిల్లా మంత్రి పరిటాల సునీత, అర్బన్ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి తదితరులు ప్రారంభించారు. ఆరోజు ప్రారంభించిన వారి పేరుతో అక్కడ శిలాఫలకం ఏర్పాటు చేశారు. అయితే తాజాగా ఆస్పత్రిలో రోగుల కోసం ప్రత్యేక ఓపీ కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఈకౌంటర్లు టీడీపీ హయాంలో నిర్మించిన భవనంలో ఆధునికీకరించి ఏర్పాటు చేశారు. ఇందుకోసం దాదాపు రూ.3లక్షలు వరకు ఖర్చు పెట్టినట్లు అదికారులు చెబుతున్నారు. ఎన్నికల కోడ్ వస్తుందని గత నెల మార్చి 14న ఆ ఓపీ కౌంటర్లను ప్రస్తుత అధికార వైసీపీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, మేయర్ వసీం తదితరులను ఆస్పత్రి వైద్యాధికారులు ఆహ్వానించి ఆగమేఘాల మీద ప్రారంభింపజేశారు. అయితే ఆ భవనం నిర్మించినప్పుడు టీడీపీ నాయకుల పేరుతో వేసిన శిలాఫలకాన్ని పూర్తిగా తొలగించారు. ఆ స్థానంలో ఆధునికీకరణ పనుల చేసిన తర్వాత ప్రారంభించిన వైసీపీ నాయకుల పేర్లతో శిలాఫలకం ఏర్పాటు చేశారు. దీంతో ఆస్పత్రి అధికారుల తీరుపై పెద్ద ఎత్తున విమర్శలు, సెటైర్లు వినిపిస్తున్నాయి.

సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు ఏమంటున్నారంటే...

అక్కడ టీడీపీ హయాంలో భవనం నిర్మించిన విషయం వాస్తవమే. అప్పటికే అక్కడ మరో రూమ్ ఉంది. ఇపుడు ఆరెండు రూమ్‌లు కలిపి ఓపీ కౌంటర్ల కోసం ఆధునికీకరించాం. వాటిని ఎమ్మెల్యేతో ప్రారంభించాం. టీడీపీ హయాంలో ఏర్పాటు చేసిన శిలాఫలకం తొలగించిన విషయం తెలియదు. ఆ ఫలకం ఏర్పాటు అంతా ఏపీఎంఐసీడీ ఇంజినీరింగ్ అధికారులు చూసుకుంటారు. ఇంతకన్నా నాకేమీ తెలియదు.



టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన భవనాన్ని 2017లో ప్రారంభిస్తున్న అప్పటి మంత్రులు కామినేని శ్రీనివాస్, పరిటాల సునీత



ఓపీ కౌంటర్లను అధునికీకరించి.. అవే గదులను మార్చి 14న ప్రారంభిస్తున్న వైసీపీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అఖండ మెజార్టీతో గెలుస్తాం

టీడీపీ ఎంపీ అభ్యర్థి అంబికా, ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని

కుందుర్పి, ఏప్రిల్ 5: కళ్యాణదుర్గం కంచుకోటలో అత్యధిక మెజార్టీతో గెలుస్తామని టీడీపీ ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. కుందుర్పిలో అశేష జనవాహినితో శుక్రవారం రోడ్ షో నిర్వహించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తల కేరింతలతో కుందుర్పి వీధులు మార్మోగాయి. రోడ్‌షోలో వారు మాట్లాడుతూ, గ్రామ గ్రామాన ప్రజలు చంద్రబాబు పాలనను కోరుకుంటున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాలన్నీ అభివృద్ధి, నిరుద్యోగులకు ఉపాధి కల్పన చంద్రబాబుతోనే సాధ్యమని అన్నారు. ఆ దిశగా సమష్టిగా ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. కళ్యాణదుర్గంలో ఘన విజయం సాధించేదిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏ గ్రామంలో చూసినా టీడీపీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. ఆ ప్రజాబలంతోనే టీడీపీ విజయాన్ని సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గజమాలతో సత్కరిస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు


టీడీపీలో చేరిన జయరాంనాయుడు



నారా లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరుతున్న జయరాంనాయుడు తదితరులు

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 5: వైసీపీ నాయకుడు జయరాంనాయుడు తన అనుచరులతో కలిసి శుక్రవారం టీడీపీలో చేరారు. ఉండవల్లిలోని తన నివాసంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. జయరాంనాయుడుతోపాటు అనంతపురం రూరల్ మాజీ ఎంపీపీ హేమలత, సర్పంచ్ ఉదయ్, ఎంపీటీసీ జ్యోతి, కార్పొరేటర్లు బాబాఫక్రుద్దీన్, హరిత, మార్కెట్ యార్డు డైరెక్టర్ గోవింద్, వైసీపీ అనంతపురం రూరల్ నాయకులు శ్రీరాములు, సుధాకర్, నారాయణస్వామి, షేక్షావలి, రమణ, లక్ష్మీదేవి, పల్లవి, నాయుడు, శశాంక్ రాహుల్, రామ్మోహన్, చంద్ర, ప్రవీణ్ తదితరులు టీడీపీలో చేరారు.

రైతు ఆత్మహత్య



గోసుల మల్లికార్జున (ఫైల్)

గార్లదిన్నె, ఏప్రిల్ 5: మండల పరిధిలోని మర్తాడు గ్రామంలో రైతు గోసుల మల్లికార్జున(38) శుక్రవారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తెలిపారు. మల్లికార్జునకు రెండు ఎకరాల పొలం ఉంది. అందులో చీనీ చెట్లను సాగుచేశాడు. దీంతోపాటు చేనేత పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఏడాది క్రితం బోరుబావి ఎండిపోవడంతో చీనీ చెట్లను కాపాడుకునేందుకు నాలుగు బోరు బావులు తవ్వించాడు. చుక్క నీరు పడలేదు. దీంతో చీనీచెట్లు ఎండిపోయాయి. వాటిని తొలగించి, చేనేత వృత్తిపైనే పూర్తిగా ఆధారపడ్డాడు. వ్యవసాయం, చేనేత కోసం రూ.10 లక్షలకు పైగా అప్పు చేశాడు. వాటిని తీర్చే మార్గం జీవితంపై విరక్తి చెంది.. శుక్రవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకున్నాడు. ఆయనకు భార్య మల్లీశ్వరి, కూతురు, కుమారుడు ఉన్నారు.

వడదెబ్బతో బాలుడి మృతి



ధనుష్ (ఫైల్)

ఉరవకొండ, ఏప్రిల్ 5: పట్టణానికి చెందిన ధనుష్ (17) వడదెబ్బ కారణంగా మృతి చెందాడు. ఎండల తీవ్రత కారణంగా రెండు రోజుల క్రితం ధనుష్ తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. తీవ్రమైన జ్వరం రావడంతో ఉరవకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. అయినా కోలుకోలేక గురువారం రాత్రి మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు.

వాడుకుని వదిలేసిన వైసీపీ..!

- టీడీపీ వైపు ఎమ్మెల్సీ ఇక్బాల్ చూపు
- అధికార పార్టీకి.. పదవికి రాజీనామా



హిందూపురం, ఏప్రిల్ 5: ఎమ్మెల్సీ పదవికి, వైసీపీ సభ్యత్వానికి మహ్మద్ ఇక్బాల్ శుక్రవారం రాజీనామా చేశారు. పోలీసు శాఖలో రాయలసీమ ఐజీ స్థాయిలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన ఆయన వైసీపీలో చేరారు. ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ ఆయనను వాడుకుని వదిలేశారు. దీంతో మన స్తాపం చెందిన ఇక్బాల్.. మూడేళ్ల పదవీకాలం ఉన్నా ఎమ్మెల్సీ పదవికి, వైసీపీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. 2018లో పదవీ విరమణ అనంతరం వైసీపీలో చేరిన ఇక్బాల్.. పార్టీ విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్తగా వ్యవహరించారు. అనూహ్య పరిణామాల మధ్య గత ఎన్నికల్లో హిందూపురం అభ్యర్థిగా బరిలోకి దిగారు. టీడీపీ అభ్యర్థి బాలకృష్ణ చేతిలో ఓడిపోయారు. ఆ తరువాత పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తూ.. ఎమ్మెల్సీ పదవి దక్కించుకున్నారు. కానీ గత యేడాది జూలైలో ఆయనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా దీపికను హిందూపురం నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించారు. అప్పటి నుంచి ఆయన అసమ్మతితో ఉన్నారు. వైసీపీ నాయకుడు చౌళూరు రామకృష్ణారెడ్డి హత్య తరువాత వైసీపీలో పరిణామాలు ఆయనకు వ్యతిరేకంగా సాగాయి. ఈ క్రమంలో ఆయనకు ఈసారి ఎమ్మెల్యే టిక్కెట్ లభించలేదు. ఇక పార్టీలో ఉండీ ప్రయోజనం లేదని భావించిన ఇక్బాల్.. ఎమ్మెల్సీ పదవికి, పార్టీకి రాజీనామా చేశారు. ఆయన టీడీపీ వైపు చూస్తున్నట్లు సమాచారం. ఎలాంటి షరతులు లేకుండా త్వరలో టీడీపీలో చేరుతారని ఆయన వర్గీయులు అంటున్నారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

చెన్నేకొత్తపల్లి, ఏప్రిల్ 5: ఉగాదిపండుగ వేళ మండలంలోని న్యామద్దల గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన వీరనారమ్మ(45) శుక్రవారం విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందింది. పోలీసులు తెలిపిన మేరకు వీరనారమ్మ ఇంటిని శుభ్రం చేసుకుంటోంది. స్టూల్‌పై నిల్చుని ఇంటి గోడకు సున్నం వేస్తుండగా కరెంటు వైరు తగిలి షాక్‌కు గురై కింద పడింది. కుటుంబసభ్యులు ఆమెను చెన్నేకొత్తపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. వీరనారమ్మకు భర్త గంగన్నతోపాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఎస్సీ, ఎస్టీల జీవితాల్లో అంధకారం



- వైసీపీ హయాంలో ఒక్క సంక్షేమ పథకమూ అమలుకాని వైనం
- ఐదేళ్లలో ఒక్కరూపాయి విడుదల చేయని ప్రభుత్వం
- టీడీపీ హయాంలో భరోసా

అనంతపురం ప్రెస్‌క్లబ్, ఏప్రిల్5 : వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క నవరత్నాలు తప్పా... మిగిలిన సంక్షేమ పథకాలన్నీ అటకెక్కించి ఆయా వర్గాలకు తీరని అన్యాయమే జరిగింది. గత టీడీపీ ప్రభుత్వం పేద ఎస్సీ, ఎస్టీ ప్రజలకు కార్పొరేషన్ల ద్వారా ఉపాధికి భరోసా కల్పించింది. రూ. లక్ష నుంచి 10 లక్షల వరకూ రుణాలు అందించి ఎంతో మందికి దారి చూపింది. సొంతంగా వ్యాపారాలు చేసుకునే ఔత్సాహిల కోసం ప్రత్యేకంగా రూ. 87 కోట్లకుపైగా ఖర్చు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపిందనే చెప్పాలి. ఇన్నోవా, ఇతియోస్ కార్ల రూపంలో రుణాలు అదించింది. అయితే వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ఒక్క రూపాయి నిధులు విడుదల చేయకుండా ఆయా కార్పొరేషన్లను దిష్టిబొమ్మల్లా మార్చేసిందని ఎస్సీ, ఎస్టీ వర్గాలు వాపోతున్నారు.

టీడీపీ హయాంలో అమలైన ఎస్సీ పథకాలు

ఎస్సీ కార్పొరేషన్ కింద గతంలో ఎన్నడూ లేని విధంగా 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం పలు పథకాల కింద ఎస్సీ లబ్ధిదారులకు రుణాలు, వాహనాలను అందించింది. ప్రధానంగా బ్యాంకు లింకేజీ రుణాల కింద ఐఎస్‌బీ(ఇండస్ట్రీ సర్వీసెస్ బిజినెస్) సొంతంగా వ్యాపార సముదాయాల ఏర్పాటు చేసుకునే 6,071 మంది లబ్ధిదారులకు రూ. 87.55 కోట్లు రుణాలను అందజేసింది. రూ. 5 లక్షలు రుణాల వారికి 40 శాతం సబ్సీడీ, రూ. 10 లక్షల్లోపు రుణాలు తీసుకున్న వారికి రూ. 35 శాతం సబ్సీడీని అందించింది. అదే విధంగా పశుసంవర్థక పథకం కింద 3,992 మంది లబ్ధిదారులకు రూ. 40.16 కోట్లు రుణాలను అందించింది. రూ. 5 లక్షలు రుణాలు తీసుకున్న వారికి రూ. 40 శాతం సబ్సీడీ, రూ. 10 లక్షలోపు రుణాలు తీసుకున్న వారికి రూ. 35 శాతం సబ్సీడీతో రుణాలను అందించింది. మొత్తం రెండు పథకాలకు కలిపి రూ. 127.72 కోట్లు అందించింది. ఎన్ఎఫ్‌డీసీ పథకం కింద స్వయం ఉపాధి కోసం వాహనాలను కేటాయించింది. ఐదేళ్లలో 74 మంది లబ్ధిదారులకు ఇన్నోవా కార్లకు 35 శాతం సబ్సీడీతో రూ. 12.32 కోట్లు ఖర్చు చేసింది. అదే విధంగా 49 మంది లబ్ధిదారులకు ఇతియోస్ కార్లకు 35 శాతం సబ్సీడీతో రూ. 4.46 కోట్లు, 10 మంది లబ్ధిదారులకు ట్రాక్టర్లకు 35 శాతం సబ్సీడీతో రూ. 67 లక్షలు, 27 మంది లబ్ధిదారులకు ఆటోలకు 60 శాతం సబ్సీడీతో రూ. 53.75 లక్షలు, ఐఎస్‌బీ కింద 299 మంది లబ్ధిదారులకు రూ. లక్ష సబ్సిడీ చొప్పున రూ. 9.40 కోట్లు ఖర్చు చేసింది. మొత్తంగా ఎన్ఎస్ఎఫ్‌డీసీ పథకం కింద దాదాపు రూ. 27.39 కోట్లు ఖర్చు చేసింది. అదే విధంగా ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ పథకం కింద 9 మంది లబ్ధిదారులకు ట్రాక్టర్ల కోసం 35 శాతం సబ్సీడీతో రూ. 63 లక్షలు ఖర్చు చేసింది. అదే విధంగా ఐఎస్‌బీ కింద 50 మంది లబ్ధిదారులకు యూనిట్ కాస్ట్‌లను బట్టి 40, 35 శాతం సబ్సీడీలతో రూ. 1.43 కోట్లు ఖర్చు చేసింది. మొత్తంగా ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ పథకం కింద రూ. 2.06 కోట్లు ఖర్చు చేసింది.

కార్పొరేట్ చదువుకు దూరమవుతున్న విద్యార్థులు..

టీడీపీ ప్రభుత్వంలో బీఏఎస్(బెస్ట్ అవాయిలబుల్ స్కీమ్) పథకం ఎస్సీఎస్టీ పేద వర్గాల విద్యార్థులకు వరంలా మారిందనే చెప్పాలి. ఆ పథకం కింద ఎంతో మంది విద్యార్థులు కార్పొరేట్, ప్రైవైట్ పాఠశాలల్లో విద్యనభ్యసించి మెరుగైన ఫలితాలను సాధించారు. ఈ స్కీమ్‌ను జిల్లా వ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్క ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అమలు పరిచింది. అయితే వైసీపీ ప్రభుత్వం ఆ స్కీమ్‌ను ఎత్తేసింది. దీంతో ఆ స్కీమ్‌ను నమ్ముకొని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో విద్యనభ్యసించాలనుకునే విద్యార్థుల ఆశలు గల్లంతయయ్యాయనే చెప్పాలి. ఈ స్కీమ్ కింద 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకూ అర్హులైన విద్యార్థులకు సంబంధించి ఒక్కో విద్యార్థి ఫీజు రూ. 30 వేలు చొప్పున ఆయా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ప్రభుత్వమే చెల్లిస్తూ వచ్చేది. దీంతో సామాన్యులకూ అత్యుత్తమ విద్య అందేది. ఉమ్మడి అనంత జిల్లాలో దాదాపు 6 వేలమందికిపైగా ఎస్సీఎస్టీ విద్యార్థులు ఈ పథకం కింద అర్హులై ప్రైవేట్, కార్పొరేట్ విద్యనభ్యసించారని అధికారిక గణాంకాలే చెబుతున్నాయి. అయితే వైసీపీ అధికారం చేపట్టాక ఐదేళ్లుగా స్కీమ్‌ను రద్దు చేయడంతో సంబంధిత పాఠశాలల యాజమాన్యాలు నిబంధనల మేరకు ఫీజులు చెల్లించండి... లేదంటే మీ పిల్లల టీసీలను తీసుకెళ్లాలంటూ ఒత్తిడి తెచ్చాయి. దీంతో విధిలేని పరిస్థితుల్లో ఆయా పాఠశాల నుంచి కొందరు బయటికి వచ్చి ప్రభుత్వ బడుల్లో చేర్పించగా... మరి కొందరు వారు చెప్పిన మేరకు రూ. వేలల్లో ఫీజులు చెల్లిస్తూ మిన్నకుండిపోతున్న పరిస్థితులు జిల్లాలో నెలకొన్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు.





ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్ల భవన సముదాయం

ఎస్టీ కార్పొరేషన్‌లో అమలైన పథకాలు..

ఎస్టీ(గిరిజన) కార్పొరేషన్ కింద గత టీడీపీ హయాంలో బ్యాంకు లింకేజ్ కింద 50 శాతం సబ్సీడీతో రుణాలను మంజూరు చేసింది. ఐదేళ్లలో దాదాపు 2125 మంది ఎస్టీ లబ్ధిదారులకు రూ. 32.43 కోట్లు మంజూరు చేయగా... అందులో రూ. 16.03 కోట్లు సబ్సీడీ రూపంలో ప్రభుత్వమే భరించింది. అదే విధంగా 13 మంది ఎస్టీ లబ్ధిదారులకు ఇన్నోవా, ఇతియోస్ కార్లను కేటగిరీల వారీగా సబ్సీడీలతో రూ. 94 లక్షలను అందించింది. ఎస్టీ వర్గాల్లో పేదరికంలో ఉంటూ వ్యవసాయానికి బోర్లు లేని వారిని 20 మందిని ఎంపిక చేసి డిగ్గింగ్ బోర్ వెల్స్ స్కీమ్ కింద 20 మంది లబ్ధిదారులకు రూ. 22.80 లక్షలు ఖర్చు చేసి బోర్లు వేయించింది. అదే విధంగా బోర్లు ఉండి కరెంటు సౌకర్యం లేని వారి కోసం ఎనర్జిసేషన్ ఆఫ్ ఎస్టీ బోర్ వెల్స్ పథకం కింద 690 మంది ఎస్టీ లబ్ధిదారులకు రూ. 6.62 కోట్లు ఖర్చు కరెంటు సౌకర్యాన్ని కల్పించింది. మొత్తం పథకాలకు సంబంధించి గడిచిన ఐదేళ్లలో అప్పటి టీడీపీ ప్రభుత్వం గిరిజన ప్రజల సంక్షేమం కోసం 2848 మంది లబ్ధిదారులకు రూ.40.22 కోట్లను ఖర్చు చేసింది.

ఎస్సీ, ఎస్టీలను అణచివేశారు..

వైసీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల ఎదుగుదలను పూర్తిగా అణచివేసింది. కార్పొరేషన్ రుణాలను ఆపి వేయడంతో ఎంతో మంది నిరుద్యోగులు ఉపాధి కోల్పోయారు. టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేయడంతో ఎస్సీఎస్టీ నిరుపేదలు రోడ్డున పడ్డా రు. వారిని కూలీలుగానే ఉంచాలనే దురుద్దేశంతో ల్యాండ్ పర్చేజింగ్ స్కీమ్‌ను రద్దు చేసింది. ఎస్సీఎస్టీ కార్పొరేషన్ల కు నిధుల్లేకుండా చేసిన ఘ నత సీఎం జగన్‌కే దక్కింది.



- సాకే హరి, ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు

కార్పొరేషన్ల నిధులు మళ్లించారు..

ఎస్సీఎస్టీ కార్పొరేషన్లలో అమలయ్యే పథకాలను రద్దు చేసి... ఆ నిధులను నవరత్నాలకు ఎత్తుకెళ్లిన ఘనత జగన్‌కే దక్కుతుంది. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఒక్క సబ్‌ప్లాన్ నిధులు పొందలేదంటే ఎస్సీఎస్టీ వర్గాలు ఏం నష్టపోయాయో అర్థం చేసుకోవచ్చు. చంద్రబాబునాయుడు పరిపాలనలో గొర్రెల పెంపకం కోసం రుణాలు, చిన్న తరహాల పరిశ్రమల కోసం రుణాలు, ఏ ఆధారం లేని వారి కోసం రూ. 2 లక్షల యూనిట్ల రుణాలు ఇలా ఎంతో మంది లాభ పడ్డారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరవాత ఆ పథకాలన్నీ ఎత్తేసి వారికి మొండిచేయి చూపింది.



- ఉమామహేశ్వరీ, ఏపీ ఎరుకుల ప్రజా సంక్షేమసంఘం మహిళా అధ్యక్షురాలు

నెత్తురోడిన రోడ్లు

- వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి.. పలువురికి గాయాలు

జిల్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందగా పలువురు గాయపడ్డారు. బెళుగుప్ప మండలం హనిమిరెడ్డిపల్లి సమీపంలో జరిగిన కారు ప్రమాదంలో తూర్పుగోదావరి జిల్లాకు చెందిన డాక్టర్ మృతి చెందగా, ఐదుగురు ఉపాధ్యాయులు గాయపడ్డారు. అనంతపురంలో జరిగే శుభాకార్యానికి వెళ్తున్న దంపతుల ద్విచక్రవాహనాన్ని కూడేరు సమీపలో స్కార్పియో ఢీకొనడంతో భర్త మృతి చెందగా భార్య తీవ్రంగా గాయపడింది. ఉరవకొండ మండలం బూదగవి వద్ద ఆటో బోల్తా పడి మిరప కోతకు వెళ్తున్న 11 మంది కూలీలు గాయపడ్డారు.

రెండు కార్లు ఢీ - ఒకరి మృతి

- ఐదుగురికి గాయాలు

బెళుగుప్ప, ఏప్రిల్ 5: మండలంలోని హనిమిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో బ్రహ్మయ్య గుడి వద్ద శుక్రవారం ఉదయం రెండుకార్లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. తూర్పుగోదావరి జిల్లా గన్నవరం మండలం నరేంద్రపురం గ్రామానికి చెందిన ఆయుర్వేద వైద్యులు నాగేశ్వరప్రసాద్ కుటుంబ సభ్యులతో కలిసి కారులో రాయదుర్గం బయల్దేరాడు. అనంతపురంలో స్పాట్ వాల్యూయేషన్‌కు కళ్యాణదుర్గం నుంచి ఉపాధ్యాయులు తిప్పేస్వామి, రామశేఖర్, హరికృష్ణ, రామచంద్ర, తిప్పేస్వామి కలిసి కారులో బయల్దేరారు. హనిమిరెడ్డిపల్లి సమీపంలో నాగేశ్వరప్రసాద్ ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఉపాధ్యాయుల కారును ఢీకొంది. తీవ్రంగా గాయపడిన నాగేశ్వరప్రసాద్ (71) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఉపాధ్యాయులు ఐదుగురికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివ తెలిపారు.



నుజ్జునుజ్జయిన కారు



నాగేశ్వరప్రసాద్ (ఫైల్)

డీఈఓ పరామర్శ

అనంతపురం విద్య : ప్రమాదానికి గురై అనంతపురంలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న ఉపాధ్యాయులను డీఈఓ వరలక్ష్మి, గుత్తి డిప్యూటీ డీఈఓ శ్రీదేవి పరామర్శించారు. పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు వారిని పరామర్శించారు.



ప్రమాదంలో మృతి చెందిన జగన్నాథ్ రెడ్డి (ఫైల్)



ప్రమాదానికి కారణమైన స్కార్పియో వాహనం

ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన స్కార్పియో

- భర్త మృతి, భార్యకు తీవ్ర గాయాలు

కూడేరు : బంధువుల శుభకార్యానికి ద్విచక్రవాహనంపై వెళ్తున్న దంపతులను ఓ స్కార్పియో వాహనం ఢీకొట్టింది. దీంతో భర్త అక్కడికక్కడే మృతి చెందగా, భార్య తీవ్రంగా గాయపడింది. మండలంలోని కల్లగళ్ల గ్రామానికి చెందిన జగన్నాథ్‌రెడ్డి(40) వాసవి దంపతులు ఓ శుభకార్యానికి ద్విచక్ర వాహనంపై అనంతపురం బయల్దేరారు. కూడేరు సమీపంలోని అనంతవెంకటరెడ్డి కాలనీ వద్దకు రాగానే అనంతపురం నుంచి ఉరవకొండ వైపు వెళ్తున్న అతి వేగంగా వెళ్తున్న స్కార్పియో వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో జగన్నాథ్‌రెడ్డి(40) అక్కడికక్కడే మృతి చెందగా, భార్య వాసవి తీవ్రంగా గాయపడింది. ఆమెను 108 వాహనంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో జరిగిన వెంటనే ద్విచక్ర వాహనం దగ్ధమైయింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతుడు జగన్నాథ్‌రెడ్డి వ్యవసాయం చేసుకుంటూ ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. సంఘటన స్థలాన్ని పోలీసులు సందర్శించి, ప్రమాదానికి కారణాలను సేకరించారు.ఈ

కూలీలతో వెళ్తున్న ఆటో బోల్తా

- 11 మందికి గాయాలు

ఉరవకొండ : మండలంలోని బూదగవి వద్ద ఆటో బోల్తా పడి 11 మంది కూలీలు గాయపడ్డారు. విడపనకల్లు మండలం మలాపురం గ్రామానికి చెందిన కూలీలు మిర్చి పంట కోతకు ఆటోలో ఇంద్రావతికి బయల్దేరారు. బూదగవి వద్ద అడ్డు వచ్చిన గొర్రెలను తప్పించే క్రమంలో అదుపు తప్పి ఆటో బోల్తా పడింది. దీంతో ఆటోలో ఉన్న 11 మంది కూలీలు గాయపడ్డారు. క్షతగాత్రులను ఉరవకొండ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స చేశారు. కావేరి, రమేష్, అరుణ, నీలిమ, తనూజా, వన్నూరుస్వామి, రవితేజలను మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. నీలిమ, వరలక్ష్మి, శిల్ప, నాగమ్మ ఉరవకొండ ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారిని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఫోన్‌లో పరామర్శించారు.





తీవ్రంగా గాయపడిన మహిళ

ప్రమాదానికి గురైన ఆటో



ప్రచారంలో పాల్గొన్న ఆర్టీసీ కండక్టర్ వెంకటరమణారెడ్డి

ఎన్నికల ప్రచారంలో ఆర్టీసీ కండక్టర్

ధర్మవరంరూరల్, ఏప్రిల్ 5: మండలంలోని సుబ్బరావుపేట గ్రామంలో ఈ నెల 4వ తేదీ సాయంత్రం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాగా ఈ ప్రచారంలో ధర్మవరం డిపోకు చెందిన ఆర్టీసీ కండక్టర్ గొట్లూరు వెంకట రమణారెడ్డి పాల్గొన్నారు. ఆయనది అదేగ్రామం కావడంతో ఎమ్మెల్యే వెంట తిరిగారు. ఈ ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అదేవిధంగా అదేగ్రామంలో వలంటీర్ జూటూరు కవిత కూడా ఎమ్మెల్యే వెంట తిరుగుతూ ప్రచారంలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదని ఈసీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయినప్పటికీ ఇంకా కొంత మంది అధికారులు ఎన్నికల ప్రచారాల్లో పాల్గొంటూ స్వామి భక్తిని చాటుకుంటున్నారు.



వలంటీర్ జూటూరు కవిత

ఉపాధి కూలీల బకాయిలు రూ. 30 కోట్లు



- ఇతర పథకాలకు నిధులు మళ్లించిన వైసీపీ ప్రభుత్వం
- రెండు నెలలుగా ఎదురుచూపులు..

అనంతపురం క్లాక్‌టవర్, ఏప్రిల్ 5 : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు చెల్లించాల్సిన బకాయిలు పేరుకుపోయాయి. రెండు నెలల నుంచి కూలీలకు చెల్లించాల్సిన సొమ్ము రూ.30కోట్ల వరకు పెండింగ్‌లో ఉంది. కాంట్రాక్టర్లకు, ఇతర పథకాలకు నిధులు మళ్లించడంతోనే ఉపాధి కూలీలకు బిల్లులు చెల్లించడం లేదనేది గట్టిగా వినిపిస్తోంది. ఓ వైపు ఉపాధి కూలీల బకాయిలు పేరుకుపోతున్నా... మరోవైపు డిమాండ్‌కు తగ్గట్టుగా కూలీలకు పనులు కల్పించడం లేదనేది ఉపాధి కూలీల నుంచి వినిపిస్తున్న మాట. పని అడిగినా పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఉపాధి కూలీలు వాపోతున్నారు. తమ సొమ్ము ఇతర పథకాలకు ఎలా మళ్లిస్తారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



డ్వామా కార్యాలయం

ఎండలోనే పనులు..

ఉపాధి కూలీలకు సౌకర్యం కల్పించడంలోనూ ప్రభుత్వం విఫలమవుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో పనులు అడిగిన కూలీలకు సరిపడా పనులు కల్పించడం లేదు. వేసవిలో ఈ సమయానికి రోజుకు సుమారుగా 40వేలు పని దినాలు సగటున నమోదు కావాలి. అయితే ప్రస్తుతం అందుకు భిన్నంగా 20వేల పనిదినాలు మాత్రమే నమోదు చేస్తున్నారు. వేసవిలో ఉపాధి కూలీలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించడం లేదు. ఇప్పటికే వేసవి అలవెన్సు, నీడ, నీరు, మజ్జిగ సరఫరాను నిలిపివేశారు. రోజురోజుకు పెరిగిపోతున్న ఉష్ణోగ్రతలతో కనీస వసతులు లేక ఉపాధి కూలీలు సతమతమవుతున్నారు. మండే ఎండల్లోనే పనులు చేసి అనారోగ్యానికి గురవుతున్నారు.

త్వరలో బిల్లులు చెల్లిస్తాం

: వేణుగోపాల్ రెడ్డి, డ్వామా పీడీ



ఉపాధి కూలీల బిల్లులు బకాయి ఉన్న మాట వాస్తవమే. త్వరలో బిల్లులు చెల్లిస్తాం. ఉపాధి కూలీలు ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు. వేసవిలో కూలీలకు అడిగిన చోట స్థానికంగానే ఉపాధి పనులు కల్పించాలని సిబ్బందికి సూచించాం. ఓవైపు ఎన్నికల సమయంలో విధులు ఒత్తిడి ఉన్నా...కూలీలకు పనులు కల్పించడంలో ఎక్కడా నిర్లక్ష్యం చేయడం లేదు. క్షేత్రస్థాయిలో సిబ్బంది ఈ మేరకు ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశాం.



ఎండలోనే పని చేస్తున్న కూలీలు

వైసీపీకి గిర్రాజు నగేశ్ గుడ్‌బై

- చేనేత విభాగం రాష్ట్రప్రధాన కార్యదర్శి పదవికి కూడా ..
- పార్టీలో తగిన గుర్తింపు లేనందునే రాజీనామా

ధర్మవరం, ఏప్రిల్ 5: ధర్మవరంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ ఆవిర్భావం నుంచి అందులోనే ఉండి పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేసిన చేనేత వర్గానికి చెందిన గిర్రాజు నగేశ్ గుడ్‌బై చెప్పారు. వైసీపీ క్రియాశీలక సభ్యత్వంతో పాటు చేనేత విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి పదవికి కూడా రాజీనామా చేశారు. ఈ మేరకు పట్టణంలోని శమీనారాయణస్వామి ఆలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సుదీర్ఘకాలం కాంగ్రెస్ లో ఉన్న తాను వైసీపీ ఆవిర్భవించిన తరువాత ఆ పార్టీలోకి చేరి ధర్మవరంలో మొట్టమొదట జెండా కట్టానన్నారు. అప్పట్లో పార్టీని బలోపేతం చేయడంలో తన కృషి ఎంతుందో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసన్నారు. బత్తలపల్లికి సీఎం జగన్ వచ్చినప్పుడు తనను కొందరు వ్యక్తులు కలవనీయకుండా అడ్డుపడ్డారని, ఈ ఘటన తనను ఎంతో బాధించిందని అన్నారు. తగిన గుర్తింపు లేనప్పుడు పార్టీలో ఉండకూడదని నిర్ణయించుకున్నానన్నారు. గతంలో జగన్ ధర్మవరానికి వచ్చినప్పుడు సభ జరుగుతుండగా.. అప్పుడు కాంగ్రెస్ లో ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే కేతిరెడ్డి కరెంటు లేకుండా చేశారన్నారు. ప్రస్తుతం వాళ్లే వైసీపీని ముందుండి నడిపించే పరిస్థితి దాపురించిందన్నారు. తానెప్పుడు పదవులు కోరుకోలేదని, చేనేతలు బాగుండాలనే ఆ పార్టీలో పని చేశానని అన్నారు. అయితే ధర్మవరానికి వచ్చి బీసీ అభ్యర్థి సత్యకుమార్‌ను కలిశానని, దీంతో తక్షణమే వైసీపీ గ్రూపులలో నా నంబర్‌నే తొలగించారని వాపోయారు. అంతేకాకుండా సత్యకుమార్ యాదవ్‌ను కలిసినప్పటి నుంచి తనకు బెదిరింపుకాల్స్ వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే వైసీపీకి రాజీనామా చేస్తున్నానన్నారు. త్వరలోనే తన సన్నిహితులతో చర్చించి ఏ పార్టీలో చేరేది నిర్ణయం తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న గిర్రాజు నగేశ్

చీనీ కాయలు టన్ను రూ.30వేలు

అనంతపురంరూరల్, ఏప్రిల్ 5: అనంతపురం వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం చీనీ కాయలు టన్ను గరిష్ఠంగా రూ.30వేలు, కనిష్ఠంగా రూ.14వేలు, సరాసరి రూ.20వేలతో అమ్ముడుపోయినట్లు మార్కెట్ ఎంపికశ్రేణి కార్యదర్శి జయలక్ష్మి తెలిపారు. మార్కెట్‌కు మొత్తంగా 560టన్నులు వచ్చాయన్నారు.

ఇండియా కూటమి అనంత అభ్యర్థిగా సీపీఐ జాఫర్



అనంతపురం విద్య, ఏప్రిల్ 5: ఇండియా కూటమి అనంతపురం అర్బన్ నియోజకవర్గం అభ్యర్థిగా సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్‌ను బరిలోకి దించారు. శుక్రవారం పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల్లో సీపీఐ పోటీ చేయబోయే అభ్యర్థుల జాబితాను పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విజయవాడలో ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక పార్లమెంట్, 8 అసెంబ్లీ సెగ్మెంట్ల అభ్యర్థులను ఆయన ప్రకటించగా, అనంతపురం అర్బన్ అభ్యర్థిగా జాఫర్‌కు కేటాయించారు. అర్బన్ సీటుకు సీపీఐ జిల్లా కార్యవర్గంలో ఇద్దరి పేర్లకు ప్రతిపాదించగా, ఆఖరికి జాఫర్‌ను ప్రకటించారు. ఇప్పటికే జాఫర్ జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడిగా వ్యవహరిస్తున్నారు. సుమారు 40ఏళ్ల సుదీర్ఘ ఉద్యమ, పోరాట, రాజకీయానుభవం ఉంది. మైనార్టీల సమస్యలపై ఆయన పోరాటం చేశారు. ఆయన సేవలు గుర్తించి, అనంతపురం అర్బన్ సీటుకు ఎంపిక చేసినట్టు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి: అంబికా

గార్లదిన్నె, ఏప్రిల్ 5: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని అనంతపురం ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని కల్లూరు-తరిమెల జంక్షన్ వద్ద అంబికాకు పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఇల్లూరు రామాంజనేయులు, వడ్డెర సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు వడ్డే వన్నూర్, ఇల్లూరు మాజీ సర్పంచు సుంకన్న, బొగ్గుల వెంకటేసు కలిశారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందన్నారు. ఇలాంటి సమయంలో మన భవిష్యత్... మన పిల్లల భవిష్యత్ బాగుపడాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శ్రమించి తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కోరారు. బొగ్గు వెంకటేసు, ప్రవీణ్‌కుమార్‌గౌడ్, చెన్నమయ్య, హరిప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

వలంటీర్ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేకం కాదు

● ఎమ్మెల్యే అభ్యర్థి శ్రావణిశ్రీ

శింగనమల ఏప్రిల్ 5: వలంటీర్లను రెచ్చగొట్టడం ద్వారా రాజకీయంగా లబ్ధి పొందాలని వైసీపీ డ్రామాలు ఆడుతోందని, వలంటీర్ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేకం కాదని శింగనమల అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ అన్నారు. శుక్రవారం ఆమె విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ కేవలం పించన్ల పంపిణీపై రాజకీయ కుట్ర చేస్తోందని, వలంటీర్ల పట్ల టీడీపీ వ్యతిరేకం కాదన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చినా వలంటీర్లను కొనసాగిస్తామని చంద్రబాబు ప్రకటించారని గుర్తు చేశారు. జగన్ ప్రభుత్వం రాజకీయంగా ఓట్ల కోసం 1వ తేదీన వృద్ధులకు పించన్లు ఇవ్వకుండా చంద్రబాబు అడ్డుకుంటున్నారని అనడం సబబు కాదన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రూ.4వేలు పింఛన్ ఇస్తారని, ఎన్ని కుట్రలు చేసినా ఉమ్మడి ప్రభుత్వం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

ఎన్నికల నిర్వహణపై శిక్షణ



బీకేఎస్‌లో శిక్షణలో పాల్గొన్న అధికారులు

అనంతపురంరూరల్, ఏప్రిల్ 5: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పీఓ, ఏపీఓలకు అనంతపురం అర్బన్ నియోజకవర్గ ఎన్నికల అధికారులు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం స్థానిక కొత్తూరు జూనియర్ కళాశాలలో కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి గ్రంధి వెంకటేష్ హాజరై మాట్లాడారు. ఎన్నికల విధుల గురించి వివరించారు. పోస్టల్ బ్యాలెట్స్ అప్లికేషన్ స్వీకరణ, మార్క్ పోల్స్, ఎన్నికల సమయంలో నిర్వహించాల్సిన విధి విధానాలను వివరించారు. అనంతరం ఏఈఆర్ఓ1- శివరామిరెడ్డి, ఏఈఆర్ఓ-2 వెంకటేశ్వర్లు ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించారు.

బుక్కరాయసముద్రం: ఎన్నికల విధులు బాధ్యతగా నిర్వహించాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెన్నల శీను సూచించారు. శుక్రవారం స్థానిక ఆర్డీటీ ఆడిటోరియంలో శింగనమల నియోజకవర్గ పీఓ, ఏపీఓలకు ఎన్నికల విధులు, నిర్వహణ, ఈవీఎం యంత్రాలు ఓటింగ్‌పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆర్వో మాట్లాడుతూ ఎన్నికలు విధులు సిబ్బంది సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. శిక్షణ పొందిన పీఓ, ఏపీఓలు పోలింగ్ కేంద్రాల్లో సమర్థవంతంగా ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు. ఆరు మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పీఓ, ఏపీఓలు సహాయ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీలోకి చేరిన బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు



బీజేపీలోకి చేరిన నాయకులతో సత్యకుమార్ యాదవ్

అనంతపురం క్లాక్ టవర్, ఏప్రిల్ 5: బీసీ సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షుడు ఆవుల చక్రధర్‌యాదవ్ బీజేపీలో చేరారు. శుక్రవారం నగరానికి వచ్చిన బీజేపీ జాతీయ కార్యదర్శి, ధర్మవరం అసెంబ్లీ అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ పలువురికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. చక్రధర్‌యాదవ్‌తో పాటు వాల్మీకి నాగేంద్ర, రామాంజనేయచారి, ప్రదీప్ పార్టీలోకి చేరారు.

కార్యకర్తలకు రుణపడి ఉంటా

● టీడీపీ మైనార్టీ సెల్ నాయకుడు జకీవుల్లా



మాట్లాడుతున్న జకీవుల్లా

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 5: తనను నమ్ముకొని తన వెంట నడిచిన నాయకులు, కార్యకర్తలకు జీవితాంతం రుణపడి ఉంటానని టీడీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు కేఎం జకీవుల్లా అన్నారు. శుక్రవారం స్థానిక కొవ్వూరునగర్‌లో 38, 39వ డివిజన్లకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పార్టీ అధికారంలో ఉన్నా.. లేకున్నా పార్టీ జెండాను మోస్తూ కార్యకర్తలు కష్టపడుతున్నారన్నారు. మీకు ఎల్లప్పుడు అండగా ఉంటానని భరోసానిచ్చారు. నాయకులు నాగేంద్ర, శివ, సురేష్, మోహన్ కుమార్, రాజు, లక్ష్మీనాయుడమ్మ, రమాదేవి, ఉమాదేవి పాల్గొన్నారు.

ఘనంగా ఎస్వీఐటీ వార్షికోత్సవం



మాట్లాడుతున్న జేఎన్టీయూ ఫిజికల్ డైరెక్టర్ జోజిరెడ్డి

రాప్తాడు, ఏప్రిల్ 5: మండలంలోని హంపాపురం సమీపంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల 15 వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జేఎన్టీయూ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ ఫిజికల్ డైరెక్టర్ జోజిరెడ్డి, బిగ్‌బాస్ నటుడు అమర్‌దీప్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కళాశాలలో నిర్వహించిన క్రీడల్లో విన్నర్, రన్నర్‌లకు జోజిరెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందచేశారు. జోజి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటూ క్రీడల్లోనూ రాణించాలన్నారు. ఉన్నత చదువులు చదివి తల్లితండ్రులు, గురువులు ఆశయాలు నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వీటీఆర్ శర్మ, చైర్మన్ క్రిష్టారెడ్డి, వైస్ చైర్మన్ రవీంద్రారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ రమాకాంత్‌రెడ్డి, సీఈఓ ఆనంద్‌కుమార్, ప్రిన్సిపాల్ విష్ణువర్థన్‌రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి శివారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

వైసీపీ పతనం ప్రారంభమైంది

● జాకీ ప్రదేశంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం
● మట్టి మాఫియాకు పాల్పడిన వారి లెక్కలు తేలుస్తాం
● మాజీ మంత్రి పరిటాల సునీత



పరిటాల సునీతను గజమాలతో సత్కరిస్తున్న టీడీపీ నాయకులు

రాప్తాడు, ఏప్రిల్ 5: వైసీపీకి పతనం ప్రారంభమైందని, జగన్‌ను ప్రజలు గద్దె దింపే రోజులు దగ్గర పడ్డాయనని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. మండలంలోని పుల్లలరేవు, గొందిరెడ్డిపల్లి, యర్రగుంట గ్రామాల్లో పరిటాల సునీత శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఆమెకు గ్రామస్థులు టపాసులు కాల్చుతూ, పూల వర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. ఆమె మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చాక దౌర్జన్యాలు, అక్రమాలే తప్ప అభివృద్ధి జరగలేదన్నారు. ప్రకాష్‌రెడ్డి రూ.15 కోట్లు డిమాండ్ చేయడంతోనే జాకీ పరిశ్రమ తెలంగాణాకు తరలిపోయిందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ఈ ప్రదేశంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు. యర్రమట్టి యథేచ్ఛగా తరలించి వైసీపీ నాయకులు అక్రమంగా రూ.కోట్లు సంపాదించారన్నారు. ఎన్నో అభివృద్ధి పనులు చేయడంతోనే 2019లో పుల్లలరేవులో టీడీపీకి మంచి మెజార్టీ ఇచ్చారన్నారు. గొందిరెడ్డిపల్లి, యర్రగుంట గ్రామాల్లో కూడా సీసీ రోడ్లు, కల్వర్టులు, దేవస్థానం కమ్యూనిటీ భవనం, అంగన్‌వాడీ భవనం, వర్మీ కంపోస్టు షెడ్డు, ఇతర అభివృద్ధి పనులు చేశామని గుర్తుచేశారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. పుల్లలరేవులో సీసీ రోడ్డు, మురుగు కాల్వలు, గాండ్లపర్తి నుంచి బుక్కచెర్లకు వెళ్లే రోడ్ కం చెక్‌డ్యాం, గొందిరెడ్డిపల్లిలో కల్వర్టులు, సీసీ రోడ్లు, వాటర్ ట్యాంకు నిర్మిస్తామన్నారు. చెన్నకేశవస్వామి ఆలయం దగ్గర కళ్యాణమంటపం, అభివృద్ధి పనులు చేస్తామన్నారు. మండల ఇన్‌చార్జి ధర్మవరపు మురళి, కన్వీనర్ కొండప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, మాజీ మండల కన్వీనర్ యర్రగుంట నారాయణస్వామి పాల్గొన్నారు.

అనంత అర్బన్‌లో వైసీపీ కనుమరుగు: దగ్గుబాటి



టీడీపీలో చేరిన 40వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ లక్ష్మి, ఆమె భర్త మధు రాయల్

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 5: అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో వైసీపీ కనుమరుగైందని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్ అన్నారు. శుక్రవారం వైసీపీకి చెందిన 40వ డివిజన్ కార్పొరేటర్ శ్రీలక్ష్మి, ఆమె భర్త మధు రాయల్ దగ్గుబాటి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారితోపాటు వందలాది మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు చేరారు. ముందుగా 40వ డివిజన్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. దగ్గుబాటి ప్రసాద్‌కు గజమాలతో సత్కరించారు. ఆయన మాట్లాడుతూ మరికొన్ని రోజుల్లో 30 మందికిపైగా కార్పొరేటర్లు, వందలాది మంది వైసీపీ నాయకులు టీడీపీలో చేరబోతున్నారన్నారు. దగ్గుబాటి విజయం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని కార్పొరేటర్ ఆమె భర్త హామీ ఇచ్చారు. మాజీ మేయర్ స్వరూప, నాయకులు బుగ్గయ్య చౌదరి, రాయల్ మురళీ, ఉమర్, లింగారెడ్డి, సంగా తేజస్వినితోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● గ్రూపు రాజకీయాలకు తావులేకుండా అందరినీ సమన్వయం చేసుకొని ముందుకు వెళతానని దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్ అన్నారు. శుక్రవారం పలువురు నాయకులతో భేటీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలంతా ఏకతాటిపైకొచ్చి ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. మాజీ కార్పొరేటర్ బల్లాపల్లవి, ఆమె భర్త బల్లా సురేష్, వాణిజ్య విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి వంకదారు వెంకట కృష్ణ, బలిజ సంఘం నాయకుడు బళ్లారి వెంకటరాముడును వారి వారి నివాసాల్లో ఆయన కలిశారు.



బలిజ సంఘం నాయకులు వెంకటరాముడును కలిసిన దగ్గుబాటి ప్రసాద్

పెన్షనర్ల సంఘం నాయకులతో...

అనంతపురం ప్రెస్‌క్లబ్: ఏపీ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం నాయకులను దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్ కలిశారు. శుక్రవారం పెన్షనర్ భవన్‌కు ఆ పార్టీ నాయకులతో ఆయన కలిసి వెళ్లి సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దనగౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పెద్దనగౌడ్ దగ్గుబాటిని శాలువా, పూలబొకేలతో ఘనంగా సన్మానించారు. దగ్గుబాటి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ఏర్పాటుకాగానే పెన్షనర్లందరికీ సకాలంలో పెన్షన్లు అందేలా చూస్తామన్నారు. పెన్షనర్లు ప్రభాకర్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

వైసీపీ కోసమే లీకేజీ..?

● ఎన్నికల సిబ్బంది జాబితా బయటికి రావడంతో అనుమానాలు

అనంతపురం టౌన్, ఏప్రిల్ 5: ఎన్నికల నిర్వహణకు నియమితులైన పీఓ, ఏపీఓ, ఓపీఓల జాబితా బయటకు రావడంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తొలుత ఎన్నికల నిబంధనల మేరకు ఈ జాబితా గుట్టుగా ఉండాలి. అలాంటి జాబితా బయటకు ఎలా ఇచ్చారబ్బా అంటూ చర్చ సాగింది. ప్రస్తుతం ఎన్నికల సిబ్బంది జాబితా బయటకు రావడంపై ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల్లో పెద్ద చర్చే సాగుతోంది. కేవలం అధికార పార్టీ వైసీపీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులకు మేలు చేయడానికే ఎన్నికల నిర్వహణకు ఎంపికైన జాబితాను బయటకు ఇచ్చినట్లు మాట్లాడుకుంటున్నారు. పీఓలు, 5,250 మంది, ఏపీఓలు 5,750 మంది, ఓపీఓలు 10వేల మంది వరకు నియమించారు. ఈలెక్కన దాదాపు 20వేల మందికి పైగానే ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎన్నికల నిర్వహణలో పాల్గొంటున్నారు. వీరందరూ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోనున్నారు. అందుకే వీరి సమాచారం ఇబ్బంది లేకుండా తెలుసుకొని వారినుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటు పొందేందుకు అవకాశం ఉంటుంది. అందులో ఈసారి పీఓ, ఏపీఓ, ఓపీఓలుగా నియమితులైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి ఎక్కడ పనిచేస్తున్నారు, ఆయన ఓటు ఏ నియోజకవర్గంలో ఉంది, వారి ఫోన్ నెంబరు నమోదు చేశారు. ఈ జాబితాను తీసుకుంటే ఎన్నికలకు ఎవరెవరు నియమితులయ్యారు, వారి ఓటు ఎక్కడ ఉందో సులభంగా తెలిసిపోతుంది. ఆ ప్రకారం వారి పోస్టల్ బ్యాలెట్‌తో పాటు వారి ఇంటి సభ్యుల ఓట్లను ఫోన్ల ద్వారానే మాట్లాడి ప్రలోభాలు పెట్టి తమవైపు తిప్పుకోవడానికి జాబితాను బయటికి పంపారు. వైసీపీకి అనుకూలంగా ఉన్న కొన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకుల జాబితాను బయటకు తీసుకురావడానికి ప్రణాళిక అమలు పరిచినట్లు చెప్పుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆ సంఘాల నేతలు ఎన్ఐసీలో తమకు అనుకూలంగా ఉన్న ఒక టెక్నికల్ అసిస్టెంట్, ఇద్దరు ఉపాధ్యాయులను లోబర్చుకుని జాబితాను తమ వాట్సాప్ గ్రూపులకు వేయించుకున్నారు. ఆ తరువాత తమకు అనుకూలంగా ఉన్న టీచర్లకు పంపించి ఆయా నియోజకవర్గాల వైసీపీ నేతలకు అందించేలా చూశారని ప్రచారం జరుగుతోంది. ముందుగానే ఈ జాబితా బయటకురావడం నేరం. అధికారపార్టీ నేతలకు మేలు చేయడానికి ఇలా పంపించడం మరింత నేరం. ఈ పరిస్థితిలో ఇప్పటికే జేసీ ఈ జాబితా బయటకు పంపడం, వాట్సాప్ గ్రూప్‌లలో చక్కర్లు కొట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేసి, అందుకు బాధ్యులైన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఫిర్యాదు చేయించారు. ప్రస్తుతం నూతన కలెక్టర్ వినోద్‌కుమార్ వచ్చారు. ఈ నేపథ్యంలో ఈ జాబితా వ్యవహారంపై ఎలాంటి చర్యలు ఉంటాయోనని ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల్లో టెన్షన్ నెలకొంది.

ప్రజల సమగ్రాభివృద్ధే జగ్జీవన్ ఆశయం: ఎస్కేయూ వీసీ



నివాళులర్పిస్తున్న ఎస్కేయూ వీసీ హుస్సేన్‌రెడ్డి

అనంతపురం సెంట్రల్, ఏప్రిల్ 5: దేశంలోని ప్రజలందరూ సమగ్రంగా అభివృద్ధిని సాధించాలన్నదే బాబూ జగ్జీవన్‌రామ్ జీవిత ఆశయమని ఎస్కేయూ వీసీ హుస్సేన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన వీసీ హుస్సేన్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఎంవీ లక్ష్మయ్య జగ్జీవన్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ సోమశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎస్కేయూ ప్రిన్సిపాల్ క్రిష్ణకుమారి, డైరెక్టర్ వెంకటరమణ, వెంకటనాయుడు, సీఈ శ్రీరాములునాయక్, సూపరింటెండెంట్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

గొప్ప ప్రజానాయకుడు: దేశ ఉపప్రధానిగా, కేంద్రమంత్రిగా ఐదు దశాబ్దాలపాటు నిరంతర సేవకుడిగా పనిచేసిన జగ్జీవన్‌రామ్ గొప్ప ప్రజానాయకుడని జేఎన్‌టీయూ వీసీ శ్రీనివాసరావు తెలిపారు. పరిపాలనా భవనంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన చిత్రపటానికి వీసీ శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ శశిధర్ నివాళులర్పించారు. అదేవిధంగా ఓటీపీఆర్ఐ కళాశాలలో డైరెక్టర్ దుర్గాప్రసాద్ నివాళులర్పించారు. కార్యక్రమంలో రెక్టార్ విజయకుమార్, డైరెక్టర్లు భానుప్రసాద్, ఈశ్వర్‌రెడ్డి, సురేష్‌కుమార్, చిత్ర, విభాగాధిపతులు కళ్యాణిరాధ, రామశేఖర్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న జేఎన్‌టీయూ వీసీ శ్రీనివాసరావు

బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి: వ్యవసాయ కుటుంబం నుంచి ప్రజాప్రతినిధిగా సేవలందించిన జగ్జీవన్‌రామ్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని ఆర్‌ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రామచంద్ర అన్నారు. జగ్జీవన్ విగ్రహానికి ఘన ఆయన నివాళులర్పించారు. రామకృష్ణ, శ్రీనివాసులు, సుధాకర్ పాల్గొన్నారు.

నేటి ప్రజాప్రతినిధులకు స్ఫూర్తి: ప్రజాపాలన అందించడంలో జగ్జీవన్ రామ్‌ను నేటి ప్రజాప్రతినిధులు ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ కేబీ మధు సూచించారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జగ్జీవన్ జయంతి వేడుకల్లో నాయకులు రేఖలకుంట రామాంజినేయులు, అమర్‌నాథ్, స్వతంత్రకుమారి, నాగభూషణ, శ్రీరాములు, తిప్పన్న పాల్గొన్నారు.

అనంతపురం క్లాక్‌టవర్: బడుగు, బలహీన వర్గాలకు మాజీ ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ చేసిన సేవలు ఆదర్శం, స్ఫూర్తిదాయకమని ముక్కోటి అంబిక సేవా చారిటబుల్ ట్రస్టు అధినేత, జనసేన నాయకుడు దంపెట్ల శివ అన్నారు. జగ్జీవన్‌రామ్ 117వ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పనివేళలు పాటించని వైద్యులు

● నలుగురు వైద్యులున్నా అందని వైద్యం
● రోగులకు సేవలందిస్తున్న స్టాఫ్ నర్సు



10 గంటల సమయంలో ఖాళీ కుర్చీలతో దర్శనమిస్తున్న వైద్యాధికారుల చాంబర్

గార్లదిన్నె, ఏప్రిల్ 5: మండలంలో ఎండలు మండిపోతున్నాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అందుబాటులో ఉండి ప్రజలకు సేవలందించాల్సిన వైద్యులు సమయపాలన పాటించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. వైద్యుల కోసం ఫోన్ చేస్తే ఈ రోజు సెలవు అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు. మండలంలో గార్లదిన్నె, యర్రగుంట్ల గ్రామాల్లో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ అధికారుల రికార్డులు చెబుతున్నాయి. అయితే యర్రగుంట్లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేకపోవడంతో అక్కడికి కేటాయించిన ఇద్దరు వైద్యులు గార్లదిన్నె ఆస్పత్రిలోనే ఉంటున్నారు. దీంతో గార్లదిన్నె, యర్రగుంట్ల వైద్యులు మొత్తం నలుగురు ఉన్నారు. శుక్రవారం గార్లదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉదయం 10 గంటల సమయం అవుతున్నా ఏ ఒక్క వైద్యుడు రాలేదు. సూపర్‌వైజర్స్, స్టాఫ్ నర్సు మాత్రమే ఉన్నారు. వైద్య పరీక్షలు చేయించుకునేందుకు గ్రామాల నుంచి రోగులు ఆరోగ్య కేంద్రానికి వచ్చారు. ఇక్కడ వైద్యులు లేకపోవడంతో స్టాఫ్ నర్సే పరీక్షలు చేసి మందులు అందించాల్సిన పరిస్థితి నెలకొంది. దీనిపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని వివరణ కోరగా ఈరోజు పబ్లిక్ సెలవు ఉంది. ఉదయం నుంచి 12 గంటల వరకు ఒక్క వైద్యాధికారి ఉంటారని తెలిపారు. అదేవిధంగా స్థానిక వైద్యాధికారి గౌతమిని అడగగా ఈ రోజు పబ్లిక్ హాలిడే ఉండడంతో రాలేదు. ఏదైనా ఎమర్జెన్సీ ఉంటే వస్తామని సమాధానం ఇచ్చారు. జిల్లా కేంద్రానికి 16 కి.మీ దూరంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికే వైద్యులు రాకపోతే మారుమూల గ్రామాల్లో ఉండే ప్రజల పరిస్థితి ఏంటని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎండలు మండుతున్న సమయంలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు చెపాల్సిన వైద్యాధికారులే పబ్లిక్ హాలిడే అంటే ఎలా..? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వైద్యాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.



రోగికి వైద్యం చేస్తున్న స్టాఫ్‌నర్సు

సీతాదేవికి సారె సమర్పణ



సీతమ్మకు పూజలు నిర్వహిస్తున్న వేద పండితులు

అనంతపురం ప్రెస్‌క్లబ్, ఏప్రిల్ 5: సీతమ్మకు సారె సమర్పణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 60 సంవత్సరాలకు ఒకసారి వచ్చే సీతాదేవి జన్మనక్షత్రం శోభకృతనామ సంవత్సరాన్ని పురస్కరించుకొని శుక్రవారం నగరంలోని కొత్తూరు అమ్మవారి శాలలో సాయి ట్రస్టు, కొత్తూరు అమ్మవారిశాల, శ్రీ వాసవి మహిళా మండలి ఆధ్వర్యంలో సారె కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 8 గంటలకు శ్రీరామదండువారిచే తారకమంత్ర పారాయణం, సీతారాములకు ఎదురుకోలు ఉత్సవం కల్యాణం, పట్టాభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం 600 మహిళలు 900 రకాల పిండి వంటకాలతో చీర, ఒడిబియ్యంను సారెగా సీతాదేవికి సమర్పించారు. కార్యక్రమం అనంతరం 900 మంది మహిళలకు సీతమ్మవారికి సమర్పించిన సారెను వడిబియ్యంగా అందజేశారు. కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ప్రసాద వితరణ చేశారు. చిన్నజీయర్ స్వామి శిష్యులు మధుసూదనాచార్యులు, వాఖ్యాత శ్యామసుందరశాస్త్రి, సాయి ట్రస్టు అధ్యక్షుడు జయసాయికుమార్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గోపా మచ్చ నరసింహులు, కార్యదర్శి ఆంజనేయులు, వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు నిర్మల, సభ్యులు అమృతవల్లి, రాఘవేంద్ర, నారాయణ నాయక్, రామ్‌కుమార్, వీరేష్, శ్వేతా రాఘవేంద్ర పాల్గొన్నారు.

'ఐ ఓట్ ఫర్ ష్యూర్' అంటూ జేసీ సెల్ఫీ



ఓటు తప్పనిసరిగా వేయాలని చూపుతున్న జేసీ

అనంతపురం టౌన్, ఏప్రిల్ 5: త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలని జాయింట్‌కలెక్టరు కేతన్‌గార్గ్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లో స్వీప్ యాక్టివేట్‌లో భాగంగా శుక్రవారం ఐ ఓట్ ఫర్ ష్యూర్ అంటూ సెల్ఫీ పాయింట్‌లో సెల్ఫీ తీసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగుతున్నాయన్నారు. దృఢమైన ప్రజాస్వామ్యానికి తప్పనిసరిగా ఓటు వేసి, ప్రజాప్వామ్య సౌధాన్ని నిర్మిద్దామని ఓటర్లకు పిలుపునిచ్చారు. కాల్ ఓటరు హెల్ప్‌లైన్ కోసం 1950కి ఫోన్ చేయవచ్చన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి కొనసాగుతున్న చేరికలు



పరిటాలసునీత సమక్షంలో టీడీపీలోకి చేరుతున్న వైసీపీ నాయకులు

చెన్నేకొత్తపల్లి, ఏప్రిల్ 5: మండలంలో అధికార వైసీపీ నుంచి టీడీపీలోకి వలసల పరంపర కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే చాలా గ్రామాల నుంచి వైసీపీని వీడి టీడీపీలోకి చేరారు. తాజాగా మేడాపురం గ్రామానికి చెందిన పలువురు వైసీపీ శ్రేణులు మాజీ మంత్రి పరిటాలసునీత, సీనియర్ నాయకుడు ఎల్ నారాయణచౌదరి ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. శుక్రవారం అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో మేడాపురం వైసీపీకి చెందిన సాకే శ్రీరాములు, సాకే నారాయణ, చంద్రాయుడు, నీరుగంటి గణేశ్ తదితరులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ మంత్రి పరిటాలసునీత వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ధర్మవరపు బాలాజీ, కన్వీనర్ ముత్యాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దండు ఓబుళేశు, మేడాపురం మాజీ సర్పంచ్ పసల పెద్ద వెంకటరాముడు, పసల వెంకటేశ్, మాడెం సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరు : మాజీ మంత్రి పరిటాల సునీత సమక్షంలో శుక్రవారం మండల కేంద్రానికి చెందని సీనియర్ వైసీపీ నాయకుడు సద్దికూటి ప్రభాకర్‌రెడ్డి టీడీపీలో చేరారు. ఈయనతో పాటు ఎగ్గిడి చిన్న ఓబుళపతి, భార్య సంధ్యారాణి చేరారు. వీరికి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. మండల కన్వీనర్ శ్రీనివాసులు, ఇన్‌చార్జి బాలాజీ, తెలుగుయువత ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి, క్రిష్ణమోహన్ చౌదరి, వెంకటనారాయణ, రమేష్ నాయుడు, మాధవరెడ్డి, రవీంద్రారెడ్డి, శివారెడ్డి, శ్రీనివాసులు, నాగేంద్ర, రఘునాథరెడ్డి పాల్గొన్నారు.



పరిటాల సునీత సమక్షంలో టీడీపీలోకి చేరిన వైసీపీ సీనియర్ నాయకుడు

జూదరుల అరెస్ట్

అనంతపురం క్రైం, ఏప్రిల్ 5: నగరంలోని త్రీటౌన్ పోలీసులు 10 మంది జూదరులను అరెస్ట్ చేశారు. శుక్రవారం త్రీటౌన్ సీఐ ధరణికిషోర్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఐదోరోడ్డులోని నడిమివంక పక్కన ఓ ఇంట్లో పేకాట ఆడుతున్న 10 మందిని అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.1,27,640 స్వాధీనం చేసుకున్నారు.

గుత్తా హరికి ఉగాది సత్కారం



గుత్తా హరికి ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న అతిథులు

అనంతపురం ప్రెస్‌క్లబ్, ఏప్రిల్ 5: జిల్లాకు చెందిన కవి, రచయిత గుత్తా హరిసర్వోత్తమ్మ నాయుడుకు ఉగాది సత్కారం లభించింది. ఈ మేరకు శుక్రవారం నెల్లూరు జిల్లా వెంకటాచలంలో నిర్వహించిన జాతీయ కవి సమ్మేళనంలో ఈ పురస్కారాన్ని అందజేశారు. ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ గుత్తా హరిని ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రాన్ని అందజేశారు.

దివ్యాంగుడికి కృత్రిమ కాలు అందజేత

అనంతపురం ప్రెస్‌క్లబ్, ఏప్రిల్ 5: రైలు ప్రమాదంలో కాలు పోగొట్టుకున్న బీటెక్ విద్యార్థి తరుణ్‌కు అమ్మ సంస్థ అండగా నిలిచింది. శుక్రవారం ఆ సంస్థ అధ్యక్షుడు తరిమెల రమణారెడ్డి తరుణ్ ఇంటికెళ్లి తనవంతు బాధ్యతగా రూ.60 వేలు విలువ చేసే కృత్రిమ కాలును అందజేశారు. అనంతరం తరుణ్ కాలేజీ సెకెండ్ ఇయర్ మెటీరియల్, మందులకు మరో రూ.15 వేలు ఆర్థికసాయాన్ని అందజేశారు.

పవర్ కట్..!

● నగరవాసులకు నరకం చూపించిన విద్యుత్ శాఖ
● ఉదయం నుంచి సాయంత్రం వరకు సరఫరా నిలిపివేత
● ఎండ వేడిమి.. ఉక్కపోతతో అల్లాడిన ప్రజలు

అనంతపురం రూరల్, ఏప్రిల్ 5: అసలే ఎండకాలం. భానుడు భగ.. భగమంటూ నిప్పులు కక్కుతున్నాడు. ఉదయం ఎనిమిది గంటల నుంచే ఎండలు సుర్రుమంటున్నాయి. పది దాటితే ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి. ఈక్రమంలో ఇంట్లో ఉండి ఎండ నుంచి కాస్త ఉపసమనం పొందుదామంటే విద్యుత్ శాఖ పుణ్యమా అని ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ఇక చెప్పేదేముందీ..ఎండ వేడిమి..ఉక్కపోతతో నగరవాసులు ఉక్కిబిక్కిరి అయ్యారు. కరెంటు కోసం విద్యుత్ శాఖ కార్యాలయాలు..అధికారులను ఫోన్ల ద్వారా సంప్రదించారు. కార్యాలయాల్లోని ఫోన్లు మూగబోయాయి. దీంతో తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక అల్లాడిపోయారు.

వినియోగదారులకు నరకం..

విద్యుత్ శాఖ ప్రజలకు పవర్ కట్ చేసి నరకం చూపించింది. ఉదయం 8 నుంచి సాయంత్ర 6గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. డి-3, డి-5 సెక్షన్ల పరిధిలోని విద్యుత్ లైన్ల మరమ్మతుల పేరుతో సరఫరా బంద్ చేశారు. దీంతో రుద్రంపేట, నారాయణపురం, తపోవనం, ఆజాద్ నగర్, కొడిమి, రాచానపల్లి, హైదర్‌వలి కాలనీ, సోమనాథ్‌నగర్, ఇందిరాగాంధీ నగర్, పాపంపేట, బళ్లారి రోడ్డు, కళ్యాణదుర్గం రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ఆయా ప్రాంతాల ప్రజలు కరెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎండ వేడిమి, ఉక్కపోతకు వృద్ధులు, పిల్లలు నరకం చూశారు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో కొన్ని ప్రాంతాల్లో అరగంట పాటు సరఫరా చేసి ఆ తరువాత కట్ చేసేశారు. దీంతో ప్రజలు పడరాని పాట్లు పడ్డారు.

ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలి: కేశవ్



టీడీపీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

ఉరవకొండ, ఏప్రిల్ 5: నియోజకవర్గం అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ఏమి చేశారో చెప్పి ఓట్లు అడగాలని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ సూచించారు. పట్టణంలోని గాంధీచౌక్, ఉప్పర, మాలవీధులలో ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం ఆయన నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఉరవకొండ నీటి సమస్యకు పరిష్కారం కావాలంటే టీడీపీని గెలిపించాలన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ఐదేళ్లలో మీటర్ పైపులైన్ అన్నా వేశారా అని ప్రశ్నించారు. జీబీసీ కింద పంటలు ఎండుతుంటే హెచ్ఎన్ఎస్ఎస్ నుంచి నీటిని మళ్లించ కుండా చూస్తు ఊరుకున్నారన్నారు. అసమర్థ నాయకుడు విశ్వ అన్నారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడం తథ్యమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు విజయ్‌భాస్కర్, దేవినేని పురుషోత్తం, మారెన్న, కుళ్లాయప్ప, నర్రాకేశన్న, ఉప్పర శ్రీన, ఎర్రిస్వామి, బాలాజీ, పెద్దకోట్ల రవి, నరేంద్ర, ఉట్టిరాము, మాల కృష్ణ, రాజు పాల్గొన్నారు.

● పట్టణానికి చెందిన వైసీపీ నాయకులు చింతారవి శంకర్, చింతా లక్ష్మీదేవి, సుబ్రహ్మణ్యస్వామి ఆలయ కమిటీ డైరెక్టర్ విజయలక్ష్మి తదితరులు ఎమ్మెల్యే పయ్యావుల సమక్షంలో టీడీపీలోకి చేరారు.

తెలుగుదేశంతోనే అన్ని వర్గాలకు న్యాయం



విక్రమ్ సింహకు స్వాగతం పలుకుతున్న మహిళలు

కూడేరు: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ తనయుడు విక్రమ్ సింహ పేర్కొన్నారు. శుక్రవారం మండలం చోళసముద్రం గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విక్రమ్‌సింహ ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

రెండు గ్రామాల్లో భవిష్యత్తు గ్యారెంటీ

బెళుగుప్ప: మండలంలోని బెళుగుప్ప తండా, కోనాపురం గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ తనయుడు విజయసింహ బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మేనిఫెస్టోపై ప్రచారం చేపట్టారు.ఇంటింటికి వెళ్లి మేనిఫెస్టో సూపర్‌సిక్స్ పథకాలు, కరపత్రాలు పంపిణీ చేస్తూ సైకిల్ గుర్తుకు ఓటేసి తన తండ్రిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జయరాములు, శశిభూషణ, ధనుంజయ, బాబు నెట్టం నారాయణ స్వామి, రామ్మోహన్, నారాయణ స్వామి పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా సాధనలో విఫలం: కాంగ్రెస్

ఉరవకొండ,ఏప్రిల్ 5: బీజేపీతో సఖ్యత కొనసాగించిప్పటికీ ప్రత్యేక హోదా సాధించడంలో వైసీపీ, టీడీపీలు విఫలమయ్యాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వై మధుసూదన్‌రెడ్డి విమర్శించారు. పట్టణంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ షర్మిల పీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కాంగ్రెస్‌లో నూతనోత్సాహం వచ్చిందన్నారు. కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

సేవా ప్రముఖులకు ఉగాది పురస్కారాలు



దొడ్డప్పకు ఉగాది పురస్కారం అందజేస్తున్న దృశ్యం

గుంతకల్లు టౌన్, ఏప్రిల్ 5: పట్టణంలోని సాయి మహిళా డిగ్రీ కళాశాలలో జేవీవీ ఆధ్వర్యంలో పట్టణంలోని పలువురు సేవా ప్రముఖులకు ఉగాది పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డీఎస్పీ వెంకటరామయ్య, జేవీవీ రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్‌యాదవ్ హాజరయ్యారు. వైద్యులు జయవర్ధన్‌రెడ్డి, విక్రమ్, శ్రీనివాసగుప్త, మంజూర్, హిమబిందు, కోసిగి విద్యాశాఖ అధికారి నాగేశప్ప, ఎస్ఎస్‌జీఎస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బ్రహ్మానంద రెడ్డి, సాయిడిగ్రీ కళాశాల డిగ్రీ ప్రిన్సిపాల్ ప్రభాకర్, పోలేరమ్మ దేవి ఆలయ ధర్మకర్త టీ దొడ్డప్ప, కానిస్టేబుళ్లు దివాకర్, ఎర్రిస్వామి, రక్తదాతలు తిప్పన్న, హనమంతు, రాము, నాగరాజుతో పాటు పలువురికి శాలువా వేసి పూలమాలతో సత్కరించి మెమెంటో, ప్రశంసాపత్రం అందజేశారు. కార్యక్రమంలో జేవీవీ సభ్యులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

గుంతకల్లు, ఏప్రిల్5: వైసీపీ నుంచి పలువురు శుక్రవారం రాత్రి గుమ్మనూరు జయరాం సమక్షంలో టీడీపీలోకి చేరారు. వైసీపీకి చెందిన ఉమ, 37వ వార్డు మాజీ కౌన్సిలరు లలిత, లక్ష్మీదేవి, రంగమ్మ, రాము, హనుమంతు, తదితరులు స్థానిక టీడీపీ కార్యాలయంలో టీడీపీ అభ్యర్థి జయరాం సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో గుమ్మనూరు నారాయణ స్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు, బీఎస్ కృష్ణారెడ్డి, బండారు ఆనంద్, గుమ్మనూరు శ్రీనివాసులు, రామన్న చైదరి కోడి శీన పాల్గొన్నారు.

15 కుటుంబాలు టీడీపీలోకి చేరిక

బొమ్మనహాళ్, ఏప్రిల్ 5: మండలంలోని గౌనూరు గ్రామానికి చెందిన 15 వైసీపీ కుటుంబాలు కాలవ శ్రీనివాసులు సమక్షంలో టీడీపీలో చేరాయి. క్లస్టర్ కన్వీనర్ మాలపాటి ధనుంజయ ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన గోపాల్, ఎర్రిస్వామి, హనుమంతు, ఎల్లప్ప, రాముడు, శంకరయ్యలతో పాటు మరో 10 కుటుంబాలు టీడీపీలో చేరాయి.

తాగునీటి కొళాయిలో మురుగు నీరు



నిరసన తెలుపుతున్న కాలనీ ప్రజలు

ఉరవకొండ, ఏప్రిల్ 5: పట్టణంలోని ఇందిరానగర్‌లో తాగునీటి కొళాయిలో మురుగు నీరు రావడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి పైపులైన్‌లు మురుగు నీరు కాలువలో ఉండటం వల్ల పైపులైన్ లీకేజ్ అయిన చోట నుంచి కలుషిత నీరు సరఫరా అవుతోందని తెలిపారు. 12రోజులకు ఒక్కసారి నీటిని వదులుతున్నారని, వదిలే నీరు కూడా మురుగు నీరు వదిలితే ఏమి తాగాలని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదన్నారు.

నాటుసారా స్థావరాలపై దాడులు

గుత్తిరూరల్, ఏప్రిల్ 5: మండలంలోని యర్రగుడి గ్రామశివారులోని చెరువు వద్ద నాటుసారా తయారు చేస్తున్న స్థావరాలపై శుక్రవారం సెబ్ సీఐ సునీల్ కుమార్ దాడులు చేశారు. చెరువు వద్ద గల వంకలో నాటు సారా తయారు చేస్తుండగా పోలీసులు దాడులు చేశారు. ముగ్గురు వ్యక్తులు పారిపోగా అక్కడే వున్న 120 లీటర్ల నాటుసారా, మూడు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. 2800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు.

డబుల్ ఇంజన్ సర్కార్‌తో సర్వతోముఖాభివృద్ధి: కాలవ

రాయదుర్గం, ఏప్రిల్ 5: కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడితే రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వసుంధరదేవి, జనసేన ఇన్‌చార్జ్ మంజునాథగౌడ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ఎన్‌డీఏ కూటమి అధికారంలోకి వస్తే 20 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సూపర్‌సిక్స్, మోదీ గ్యారెంటీ పేరుతో ప్రజల్లోకి వెళుతున్నామన్నారు. కూటమికి వస్తున్న జనాదరణ చూసి వైసీపీ నాయకత్వం కుట్రలకు పూనుకుంటోందన్నారు. 160 స్థానాల్లో ఎన్‌డీఏ కూటమిని గెలిపించుకోవాలనే సంకల్పంతో ప్రజలు ఉన్నారన్నారు. బీజేపీ ఇన్‌చార్జ్ జింకా వసుంధర మాట్లాడుతూ కేంద్రంలో ఎన్‌డీఏ ప్రభుత్వం రానున్నదన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఈ ఎన్నికలు మంచి అవకాశంగా ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. జనసేన ఇన్‌చార్జ్ మంజు మాట్లాడుతూ పవన్ కల్యాణ్ నాయకత్వంలో విజన్ ఉన్న చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.



మాట్లాడుతున్న కాలవ శ్రీనివాసులు

అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి

తాను గెలిచాక రాయదుర్గం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన పట్టణంలోని నాలుగో వార్డులో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరించి తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జ్ మంజునాథ్‌గౌడ్, కౌన్సిలర్ ప్రశాంతి పాల్గొన్నారు.



కదరంపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న కాలవ భరత్

క్రైస్తవ మందిరాలకు పొజిషన్ సర్టిఫికెట్లు

తాను ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం తొలి ఏడాదిలోనే ప్రస్తుతం ఉన్న క్రైస్తవ మందిరాలకు పొజిషన్ సర్టిఫికెట్లను ఇప్పించడానికి కృషి చేస్తానని టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. పట్టణంలోని సీతారామాంజనేయ కల్యాణమంటపంలో శుక్రవారం క్రైస్తవ పాస్టర్లతో ఆత్మీయ కలయిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాలవ శ్రీనివాసులు మాట్లాడారు. రాయదుర్గంలో క్రైస్తవులకు కమ్యూనిటీ భవనాన్ని నిర్మించేందుకు గతంలో హామీ ఇచ్చామని దానిని పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ క్రైస్తవ విభాగం జిల్లా అధ్యక్షుడు స్వామిదాస్, జనసేన ఇన్‌చార్జ్ మంజునాథగౌడ్ పాల్గొన్నారు.

సూపర్‌సిక్స్‌తోనే సంక్షేమం

రాయదుర్గంరూరల్: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే సూపర్‌సిక్స్ పథకాలు అమలు అవుతాయని దాంతో అన్ని వర్గాల వారికి సంక్షేమం అందుతుందని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కదరంపల్లి గ్రామంలో కన్వీనర్ హనుమంతు ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆయన వెంట టీడీపీ, జనసేన నాయకులు ఉన్నారు.

నేనూ లోకలే

● **టీడీపీ అభ్యర్థి గుమ్మనూరు జయరాం**



పామిడిలో మాట్లాడుతున్న గుమ్మనూరు జయరాం

పామిడి, ఏప్రిల్ 5: తాను లోకల్ అని గుంతకల్లు టీడీపీ అభ్యర్థి గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. పట్టణంలోని సరస్వతీ విద్యా మందిరం నుంచి వాల్మీకి సర్కిల్ వరకూ శుక్రవారం నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక ఎద్దుల పల్లి రోడ్డులో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభించారు. తర్వాత ఏర్పాటు చేసిన నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, వైసీపీ నాయకులు తనపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. తాను గుంతకల్లు మండలం నక్కనదొడ్డిలో పుట్టానని అన్నారు. కార్యకర్తలకు అనునిత్యం అందుబాటులో ఉంటామన్నారు. ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు తెప్పించి అభివృద్ధి పనులు చేపడతామన్నారు. అలాగే స్కిల్ డెవలప్‌మెంట్‌తో యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో గుమ్మనూరు నారాయణ, డాక్టర్ పత్తి హిమ బిందు, కేసీ హరి, గౌస్‌పీరా, జింకల సంజీవకుమార్, నల్లబోతుల శ్రీనివాసులు, బొల్లు శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్ చౌదరి, అప్పన్నగారి కుమార్, ముసలిరెడ్డి, ఆర్ఆర్ రమేష్, బొమ్మా మోహన్‌కృష్ణ పాల్గొన్నారు.

● సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డీఏ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని మాజీమంత్రి గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ రజకులను కోరారు. పట్టణంలోని రజక కమ్యూనిటీ హాలులో రజకులతో శుక్రవారం ఆయన సమావేశమయ్యారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

గుంతకల్లు: పట్టణంలోని ఆశ్రా మసీదులో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో ఆయన సోదరుడు నారాయణ స్వామి ఇఫ్తార్ విందును ఇచ్చారు. సాయంత్రం ఏడున్నర గంటలకు మసీదు వద్దకు వెళ్లిన నారాయణ స్వామి ముస్లింలకు ముందస్తు సతామి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విందు కార్యక్రమాన్ని నిర్వహించారు.

గడువు పొడింపు

గుంతకల్లుటౌన్,ఏప్రిల్ 5: పాలిటెక్నిక్ కోర్సుల ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 10వరకు గడువు పొడించినట్లు గుంతకల్లు పాలిసెట్ కోఆర్డినేటర్ అష్రఫ్ అలీ, గుంతకల్లు పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శివకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు, పాసైన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పాలిసెట్ ప్రవేశ పరీక్షలకు గుంతకల్లు పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు వారు తెలిపారు.

అనుమతి లేకుండానే వైసీపీ ర్యాలీ

బొమ్మనహాళ్, ఏప్రిల్ 5: అనుమతి లేకుండానే వైసీపీ ద్విచక్రవాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఉద్దేహాళ్ గ్రామంలో శుక్రవారం రాయదుర్గం వైసీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా దేవగిరిక్రాస్ నుండి ఉద్దేహాళ్ వరకు ద్విచక్రవాహనాలతో ర్యాలీ నిర్వహించారు. బళ్లారి, కళ్యాణ దుర్గం అంతరాష్ట్ర రహదారిపై అనుమతులు లేకుండా ర్యాలీ నిర్వహించ డంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇంటింటి ప్రచారానికి మాత్రమే అనుమతి తీసుకునానరని ర్యాలీకి తీసుకోలేదని అధికారులు తెలిపారు.

ఐకమత్యంతో యాదవుల సత్తా చాటుదాం

బ్రహ్మసముద్రం, ఏప్రిల్ 5: ఐకమత్యంగా ఉంటూ యాదవుల సత్తా చాటుదామని పలువురు ఆ కుల సంఘం నాయకులు పేర్కొన్నారు. మండలంలోని ముప్పలకుంట, కన్నేపల్లి, గుడిపల్లి, బుడిమేపల్లి, అజ్జయ్య దొడ్డి, చెలిమేపల్లి గొల్లలదొడ్డి, భైరసముద్రం, బ్రహ్మసముద్రం, తిప్పయ్య దొడ్డి, యర్రప్ప దొడ్డి తదితర గ్రామాల్లో ఉన్న యాదవ కులస్థులను శుక్రవారం వారు కలిశారు. ఈ నెల 14న కళ్యాణదుర్గంలోని టీడీపీ ప్రజావేదిక వద్ద టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో నిర్వహించే ఆత్మీయ సమావేశానికి నియోజకవర్గంలోని యాదవ కులస్థులందరూ హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు కుబేర యాదవ్, మల్లికార్జున యాదవ్, శ్రీనివాస యాదవ్, ఒంటిమిద్ది గోవిందరాజులు, బాల సోము, నాగరాజు యాదవ్, కామక్కపల్లి రాము, తిప్పేస్వామి యాదవ్, మండల యాదవ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశమైన యాదవులు

నిబంధనలకు విరుద్ధంగా తెరపై జగన్ స్పీచ్



టీ కూడలిలో తెరపై కనిపిస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డి

కళ్యాణదుర్గంరూరల్, ఏప్రిల్ 5: పట్టణంలో అధికార పార్టీ నేతలు ఎన్నికల కోడ్‌ను యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా శుక్రవారం పట్టణంలో దాదాపు ఐదు అడుగుల ఒక తెరను వాహనానికి ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వివిధ సభలలో మాట్లాడిన మాటలను అక్కడ జరిగిన సభ తీరును ప్రదర్శిస్తూ పట్టణమంతా ఆ వాహనాన్ని తిప్పారు. దీనిపై అధికారుల ను వివరణ కోరగా పొంతన లేని సమాధానాలు చెప్పారు.

కాంగ్రెస్‌తోనే బలహీన వర్గాల వారికి న్యాయం

రాయదుర్గం రూరల్, ఏప్రిల్ 5: బడుగు, బలహీన వర్గాల వారికి న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే జరుగుతుందని ఆ పార్టీ అభ్యర్థి చిన్నప్పయ్య పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని కాలేజ్ వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిందన్నారు. అభివృద్ధి అడ్రస్ లేదన్నారు. గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రాయదుర్గం పట్టణ అధ్యక్షుడు జయన్న, కన్వీనర్లు రామాంజినేయులు, అశోక్, మారన్న, అరుణ్, బాషా, లోకనాథ్‌రెడ్డి, మచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు దొంగల అరెస్ట్

గుంతకల్లుటౌన్, ఏప్రిల్ 5: ఇళ్లలో దొంగతనాలు చేసిన ఇద్దరు దొంగలను వన్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి వారి నుంచి 8.5తులాల బంగారు నగలు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ రామసుబ్బయ్యతో కలిసి డీఎస్పీ శివబాస్కర్‌రెడ్డి అరెస్ట్ వివరాలను వెల్లడించారు. పట్టణంలోని షికారి కాలనీకి చెందిన షికారి మద్దిలేటి అలియాస్ శికాల ముక్కల్, పార్స, షికారి సర్దార్, అలియస్ రాజ, మహారాష్ట్ర రాష్ట్రం నారాయణపేట, డెక్కన్ పూణే సిటీకి చెందిన పుల్కాంద రాము చౌహాన్ పట్టణంలోని ప్రశాంతినగర్‌లో మార్చి2న ఓ ఇంట్లో దొంగతనం చేశారు. అలాగే ద్వారాక నగర్‌లో జనవరి7న ఓ ఇంట్లో, శాంతి నగర్‌లోని ఓ ఇంట్లో బంగారు ఆభరణా లను చోరీ చేశారు. నగలను ముత్తూట్, మణప్పురం గోల్డ్ లోన్ ఫైనాన్స్‌లో కుదవ పెట్టారు. వీరిలో ఇద్దరిని శుక్రవారం ఉదయం పోర్టర్‌లైన్ వద్ద అరెస్ట్ చేశారు. వారి నుంచి 8 తులాలకుపైబడి బంగారం స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నిందితులను కోర్టుకు హాజరుపరుస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు.

15మద్యం బాటిళ్లు సీజ్

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 5: పట్టణంలోని గాంధీనగర్‌లో శుక్రవారం షేక్ రఫీ అనే వ్యక్తి నుంచి 15 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ గౌస్‌బాషా తెలిపారు. సమాచారం మేరకు దాడులుచేయించి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న షేక్ రఫీని అరెస్ట్ చేశామన్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మనస్ఫూర్తిగానే తెలుగుదేశంలో చేరా

రాయదుర్గం, ఏప్రిల్ 5: సొంత ఆలోచనతో మనస్ఫూర్తిగానే తెలుగుదేశం పార్టీలో చేరానని గ్యాస్ కృష్ణ తెలిపారు. శుక్రవారం ఆయన టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వైసీపీ నాయకులు తనపై అభాండాలు వేయడం మానుకోవాలన్నారు. తన ఇష్టపూర్వకంగానే వైసీపీని వీడానన్నారు.



కళ్యాణదుర్గం ప్రజావేదిక వద్ద బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అమిలినేని సురేంద్రబాబు



జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న కాలవ (రాయదుర్గం)

బాబు జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

స్వాతంత్ర్య సమరయోధుడిగా, భారతదేశ ఉప ప్రధానిగా బాబు జగ్జీవన్‌రామ్ అందించిన సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జయంతిని పురస్కరించుకుని పలు ప్రాంతాల్లో ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, కుల సంఘాల నాయకులు పాల్గొని జగ్జీవన్‌రామ్ ఘనతను కొనియాడారు.

- ఆంధ్రజ్యోతి, న్యూస్‌నెట్‌వర్క్

పేకాటరాయుళ్ల అరెస్ట్

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 5: పట్టణంలోని సంజీవ నగర్ రెండోరోడ్డులో నివాసం ఉంటున్న రంగారెడ్డి ఇంటిలో శుక్రవారం దాడులు నిర్వహించి 12మంది పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసినట్లు సీఐ మురళీకృష్ణ తెలిపారు. వారి నుంచి రూ.1,25,370 స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిపై కేసు నమోదు చేశామన్నారు.

రైల్ కోచ్ హోటల్ ప్రారంభం

గుంతకల్లు, ఏప్రిల్5: స్థానిక రైల్వే స్టేషన్ వద్ద ప్రయోగాత్మకంగా రైల్ కోచ్ హోటల్‌ను శుక్రవారం రాత్రి ప్రారంభించారు. కార్యక్రమానికి డీఆర్ఎం వినీత్ సింగ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. పాత రైలు బోగీని రైల్వే స్టేషన్ బయట ఓపెన్ ఆడిటోరియం పార్కు వద్ద ఏర్పాటు చేసి, దాన్ని సంవత్సర కాలానికి రూ. 21 లక్షల లీజ్‌కు ఇచ్చారు. సంబంధిత కాంట్రాక్టరు ఆ రైలు బోగీని తన సొంత ఖర్చుతో ఏసీ హోటల్‌గా తీర్చిదిద్దాడు. ఈ హోటల్‌ను రైల్వే స్టేషన్‌కు, పార్కుకు వచ్చే వారు లక్ష్యంగా ఏర్పాటు చేశారు. సీనియర్ డీసీఎం మనోజ్, సీనియర్ డీఈఎన్ కో-ఆర్డినేషన్ అక్కిరెడ్డి, ఏఈఎన్ రామస్వామి నాయక్ పాల్గొన్నారు.

ఘర్షణలో ఇద్దరికి గాయాలు

తాడిపత్రిటౌన్, ఏప్రిల్5: పట్టణ సమీపంలోని కడప రోడ్డులో ఉన్న ఇటుకల పరిశ్రమలో శుక్రవారం జరిగిన ఘర్షణలో తండ్రీకొడుకులలైన నాగప్ప, రాంచరణ్ గాయపడ్డట్లు రూరల్ పోలీసులు తెలిపారు. బాధితులు ఇటుకల పరిశ్రమను నిర్వహిస్తుండేవారు. ముడిసరుకైన సున్నంను రామాంజనేయులు వద్ద కొనుగోలు చేశారు. దీనికి సంబంధించి డబ్బు విషయంగా మాటమాట పెరిగి రామాంజనేయులు ఇరువురిపై దాడిచేసి గాయపరిచాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి: జేసీ



సమస్యలపై ఆరాతీస్తున్న జేసీ దివాకర్‌రెడ్డి

యాడికి, ఏప్రిల్5: విజన్ ఉన్న చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మాజీ ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం యాడికిలో ఆయన విస్తృతంగా పర్యటించారు. యాడికిలో సమస్యలపై ఆరాతీశారు. యాడికిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, యాడికి కాలువకు నీళ్లు, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని పలువురు గ్రామస్థులు ఆయనను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమపాలన టీడీపీతోనే సాధ్యమన్నారు. ప్రజలంతా టీడీపీకి అండగా నిలబడాలని కోరారు. సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ కోదూరు చంద్రశేఖర్‌రెడ్డి, రెడ్డిసేవా సంఘం నాయకుడు మధుసూదన్‌రెడ్డి, జనవిజ్ఞానవేదిక జిల్లా కార్యదర్శి జూటూరు రజాక్, సీపీఐ మండల ప్రధాన కార్యదర్శి జూటూరు రఫీ, సీపీఐ నాయకుడు బండారు రాఘవ తదితరులను వ్యక్తిగతంగా కలిసి టీడీపీని బలపరచాలని కోరారు. ఆయన వెంట క్లాస్-1 కాంట్రాక్టర్ చవ్వా గోపాల్‌రెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, విశ్వనాథ్, ఆదినారాయణ, తిరంపురం నీలకంఠ, బాలాంజనేయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు అమిలినేని పరామర్శ



ఉపాధ్యాయుడిని పరామర్శిస్తున్న అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 5: బెళుగుప్ప మండలం హనిమిరెడ్డిపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ప్రభుత్వ ఉపాధ్యాయులను టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు పరామర్శించారు. శుక్రవారం ఈ సంఘటన జరగడంతో సమాచారం తెలుసుకున్న సురేంద్ర బాబు వెంటనే అనంతపురం ఆస్పత్రికి వెళ్లి గాయపడిన ఉపాధ్యాయులను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఆయన సూచించారు. ఊపిరితిత్తుల సమస్యలతో అనంతపురంలో చికిత్స పొందుతున్న ముదినాయనపల్లి గ్రామానికి చెందిన అనిల్‌ను కూడా పరామర్శించారు. వజ్రకరూరు మండలంలోని కడదరకుంట గ్రామంలో గడ్డివాములు దగ్ధం కావడంతో మంటలను ఆర్పేందుకు వెళ్లి గాయపడిన గోపాల్‌ను పరామర్శించారు.

రైతుకు పరామర్శ

కళ్యాణదుర్గం మున్సిపాల్టీ పరిధిలోని దొడగట్ట గ్రామంలో రైతు బిక్కిలప్ప గడ్డివామి గురువారం రాత్రి అగ్నికి ఆహుతైంది. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు అల్లుడు అవినాష్ శుక్రవారం సంఘటనా స్థలానికి చేరుకుని బాధిత రైతును పరామర్శించారు. అధైర్యపడవద్దని బాధిత రైతుకు అభయమిచ్చారు. రైతుకు రూ. పది వేలు ఆర్థిక సాయం అందజేశారు.

శివాలయంలో పూజలు చేసిన అమిలినేని

కుందుర్పి: ఎన్నికల ప్రచారంలో భాగంగా రుద్రంపల్లి గ్రామ శివాలయంలో శుక్రవారం కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు పూజలు చేశారు. అంతకుముందు అమిలినేని గ్రామానికి చేరుకోగా గ్రామస్థులు ఆయనను ఘనంగా స్వాగతించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వైసీపీ సర్పంచును కలిసిన టీడీపీ నాయకులు

యల్లనూరు, ఏప్రిల్5: మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన వైసీపీ సర్పంచు రామాంజులరెడ్డిని శుక్రవారం సాయంత్రం టీడీపీ నాయకులు కలిశారు. ఆవిర్భావం నుంచి పార్టీలో చురుకుగా పాల్గొంటున్న తనను నియోజకవర్గ నాయకులు పట్టించుకోకపోవడంతో రామాంజుల రెడ్డి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఆయన పార్టీ మారుతున్నట్లు తెలియడంతో మండల టీడీపీ నాయకులు రామాంజనేయులు, పవన్, అన్నమయ్యలు కలిసి పార్టీలోకి ఆహ్వానించారు. త్వరలోనే టీడీపీలో చేరతానని ఆయన వారికి మాట ఇచ్చినట్లు సమాచారం

తెగిపడిన విద్యుత్ తీగలు

తాడిపత్రిటౌన్, ఏప్రిల్5: పట్టణంలోని అల్లాబకాష్‌వీధిలో గురువారం అర్ధరాత్రి సమయంలో ప్రధాన లైనుకు సంబంధించిన విద్యుత్‌తీగలు తెగి పడ్డాయి. అర్ధరాత్రి సమయం కావడంతో బయట ఎవరూలేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఒకరోజు వ్యవధిలోనే రెండుసార్లు విద్యుత్‌తీగలు తెగి పడటం చూస్తే ట్రాన్స్‌కో అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థం అవుతుంది. మొదటిసారి విద్యుత్‌తీగలు తెగిపడిన సమయంలో కాలనీవాసులు ట్రాన్స్‌కో అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికి చాలాసేపటి తర్వాత వచ్చి విద్యుత్ తీగలను సరిచేశారు. అంతలోపే మరోసారి విద్యుత్‌తీగలు తెగిపడడంతో కాలనీవాసులు భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే ట్రాన్స్‌కో అధికారులకు మరోసారి సమాచారం అందించగా అదిగో వస్తున్నాం ఇదిగో వస్తున్నాం అని చెప్పారే తప్ప ఉదయం వరకు ఏ ఒక్కరూ వచ్చిన దాఖలాలు లేవు. ఎలాంటి ప్రమాదం చోటుచేసుకోకుండా కాలనీవాసులే నిద్రమేల్కొని అటువైపు ఎవరూరాకుండా కాపలా కాశారు. శుక్రవారం ఉదయం నింపాదిగా ట్రాన్స్‌కో సిబ్బంది వచ్చి విద్యుత్ వైర్లను సరిచేయడం కనిపించింది.

పోలీసుల అదుపులో దొంగలు

పుట్లూరు, ఏప్రిల్5: మండలంలోని ఏ. కొండాపురం గ్రామశివారులో 11కేవీ విద్యుత్ తీగలు ఎత్తుకెళుతున్న ఇద్దరు దొంగలను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు శుక్రవారం తెలిపారు. అమ్మలదిన్నె, కొత్తపల్లి గ్రామాలకు చెందిన ఓబులేసు, కుళ్లాయప్ప విద్యుత్‌వైరును కట్‌చేసి ఆటోలో తరలిస్తుండగా స్థానికులు పట్టుకున్నట్లు తెలిపారు. కాంట్రాక్టర్ పెద్దయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేశామని పోలీసులు తెలిపారు.